
విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు: 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 55 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 12 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 55 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 12 WEDNESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# లోక్‌సభ ఎన్నికల్లో విజయం..

## రాజ్యసభలో 10 స్థానాలు ఖాళీ



దిల్లీ: ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పలువురు రాజ్యసభ ఎంపీలు పోటీ చేసి విజయం సాధించడంతో.. ఆ సభలో 10 స్థానాలు ఖాళీ అయ్యాయి.రాజ్యసభ సెక్రటేరియట్ ఈ వివరాలను అధికారికంగా వెల్లడించింది. 18వ లోక్‌సభకు ఎన్నికైన నేపథ్యంలో జూన్ 4 నుంచి వారి రాజ్యసభ సభ్యత్వం నిలిచిపోయినట్లు తెలిపింది. అస్సాం, బిహార్, మహారాష్ట్రల నుంచి రెండు చొప్పున, హరియాణా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర నుంచి ఒక్కో స్థానం ఖాళీ అయినట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది.కామాఖ్య ప్రసాద్ తాసా, సర్బానంద సోనోవాల్ (అస్సాం), మీసా భారతి, వివేక్ కుమార్ (బిహార్), ఉదయన్‌రాజే భోంస్లే, పీయూష్ గోయల్ (మహారాష్ట్ర), దీపేందర్ సింగ్ హుడా (హరియాణా), కేసీ వేణుగోపాల్ (రాజస్థాన్), బిప్లబ్ కుమార్ దేబ్ (త్రిపుర), జ్యోతిరాదిత్య సింధియా (మధ్యప్రదేశ్)లు ఈ జాబితాలో ఉన్నారు. వీరంతా లోక్‌సభ ఎన్నికల్లో ఆయా స్థానాల నుంచి గెలుపొందారు. రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో.. ఈ ఖాళీల భర్తీకి ఎన్నికల కమిషన్ తేదీలను ప్రకటించనుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు 71 మంత్రులతో కేంద్రంలో కొత్త సర్కారు కొలువుదీరిన విషయం తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన మంత్రులకు సోమవారం శాఖల కేటాయింపు జరిగింది. రాజ్యసభ ఎంపీగా ఉంటూ పోటీ చేసి గెలిచిన పీయూష్ గోయల్‌కు వాణిజ్యం, పరిశ్రమలు, సర్బానంద సోనోవాల్‌కు నౌకాశ్రయాలు, నౌకాయానం, జలరవాణా, జ్యోతిరాదిత్య సింధియాకు కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, టెలికాం శాఖలు దక్కాయి.

# 3.0లో మోదీ తొలి విదేశీ పర్యటన.. ఎక్కడికంటే..?

దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ వారంలో ఇటలీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆ దేశంలో జరగబోయే జీ7 దేశాల వార్షిక సదస్సులో పాల్గొననున్నారు.కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన చేపడుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే.ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో జూన్ 13-15 తేదీల్లో జీ7 దేశాల సదస్సు జరగనుంది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు జో బైడెన్, ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జపాన్, కెనడా ప్రధానులు ఫుమియో కిషిదా, జస్టిన్ ట్రూడో తదితర నేతలు దీనికి హాజరుకానున్నారు. ఈ సమావేశం నిమిత్తం జూన్ 13న ప్రధాని మోదీ ఇటలీ వెళ్లి.. 14వ తేదీ రాత్రికి తిరిగి స్వదేశానికి రానున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే, దీనిపై కేంద్రం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.ప్రధాని వెంట కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ తదితర ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం ఇటలీ వెళ్లనున్నట్లు సమాచారం. సదస్సులో భాగంగా పలువురు ప్రపంచ నేతలతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. అయితే దౌత్య విభేదాలు కొనసాగుతున్న వేళ కెనడా ప్రధాని ట్రూడోతో ముఖాముఖీ భేటీ ఉంటుందా? లేదా? అనే దానిపై మాత్రం స్పష్టత లేదు.గతేడాది జపాన్‌లోని హిరోషిమా వేదికగా జరిగిన జీ7 దేశాల సదస్సుకు మోదీ హాజరైన సంగతి తెలిసిందే. అందులోభాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఇతర ప్రపంచ నేతలతో ఆయన చర్చలు జరిపారు. ఈ ఏడాది కూడా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతో పాటు గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం అంశాలపై నేతలు చర్చలు జరిపే అవకాశాలున్నాయి.


# ఈ 5 సంవత్సరాల ఏపీలో అభివృద్ధి అన్నదే లేదు



రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు.

అమరావతి : గత ఐదేళ్లలో ఏపీలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సంయుక్త మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఇవాళ ఢిల్లీ నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో భీమవరం చేరుకున్నారు. భారతదేశానికి మూడో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వంలో తనకు అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదన్నారు.శ్రీనివాసవర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రావడం లేదని, ఇలాంటి పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని మనందరికీ తెలుసునని అన్నారు. దీనికి మంచి ఉదాహరణ అమర్ రాజ్ బ్యాటరీస్. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు పెట్టాలనుకునే వారికి భరోసా ఇవ్వాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలన్నారు. కర్ణాటక మంత్రి కుమారస్వామితో కలిసి

# ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్.. ప్రొటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ మెజారిటీతో టిడిపి కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 164స్థానాలలో టీడీపీ కూటమి విజయం సాధించగా, కేవలం 11 స్థానాలలో వైసీపీ గెలిచింది.ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని ఘన విజయం సాధించిన టీడీపీ కూటమి ఏపీలో పాలనా పగ్గాలు చేపడుతుంది.

**చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం:** భారీ మెజారిటీతో గెలుపొందిన టిడిపి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు సర్వం సిద్ధం కాగా రేపు సీఎంగా చంద్రబాబు డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని కేసరపల్లిలో చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.


**జూన్ 17 నుండి ఏపీ అసెంబ్లీ సమావేశాలు :** అలాగే ఏపీలో పలువురు ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇక ఇదే క్రమంలో జూన్ 17వ తేదీ నుండి వరుసగా జూన్ 20వ తేదీ వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. మొత్తం నాలుగు రోజులపాటు ఈ సమావేశాలు కొనసాగుతాయని చెబుతున్నారు.

**ప్రొటెం స్పీకర్ గా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి :** ఏపీ అసెంబ్లీ సమావేశాల మొదటి రోజును ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారానికి కేటాయించగా, ఏపీలో 2024అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే.. ప్రొటెం స్పీకర్ గా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరెంట్ల బుచ్చయ్య చౌదరికి అవకాశం దక్కడం ఖాయంగా కనిపిస్తోంది...రెండవ రోజు స్పీకర్ ఎన్నిక ప్రక్రియ జరగనుంది.

**అసెంబ్లీ సమావేశాలలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు :** ఆ తర్వాత ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన కీలక హామీ అయిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశం కూడా ఉన్నట్టు తెలుస్తుంది. అయితే ఏపీలో ఘోర పరాజయం పాలై ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

**తొలి సమావేశాలలో ఆ బిల్లు రద్దుపై ఆసక్తి :** ఇక నాలుగు రోజులపాటు జరగనున్న ఏపీ అసెంబ్లీ తొలి సమావేశాల పైన సభలో తీసుకునే పలు నిర్ణయాల పైన, ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ వస్తారా రారా అన్నదానిపైన ఏపీ వ్యాప్తంగా ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇక తొలి సమావేశాల్లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు పెట్టనున్న క్రమంలో అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# జూన్ 24 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు..!



దిల్లీ: కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది.అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క, రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.

# అమరావతే రాజధాని.. ఆర్థిక రాజధానిగా విశాఖ: చంద్రబాబు




అమరావతి: రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని తీర్పును ప్రజలు ఇచ్చారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తెదేపా-జనసేన-భాజపా కూటమి శాసనసభా పక్ష భేటీ విజయవాడలో జరిగింది.ఈ సమావేశంలో ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. "ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజలు చొరవ చూపారు. ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. నూటికి నూరు శాతం 3 పార్టీల నేతలు, కార్యకర్తలు సమష్టిగా పనిచేశారు. ఎన్నికల్లో 93 శాతం సీట్లు గెలవడం దేశ చరిత్రలో అరుదు. ఎన్నికల్లో 57 శాతం ఓట్లతో ప్రజలు ఆశీర్వదించారు. ప్రజల తీర్పుతో మనందరిలో మరింత బాధ్యత పెరిగింది""జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలుపొందింది. భాజపా పోటీ చేసిన 10 స్థానాల్లో 8 సీట్లు గెలుచుకుంది. ప్రజలు ఇచ్చిన తీర్పు వల్ల దిల్లీలో అందరూ గౌరవించారు. ప్రజల తీర్పుతో రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగింది. పవన్ కల్యాణ్ సమయస్ఫూర్తిని ఎప్పటికీ మరచిపోలేను. నేను జైలులో ఉన్నప్పుడు ఆయన వచ్చి పరామర్శించారు. తెదేపా, జనసేన పొత్తు పెట్టుకుంటున్నట్లు చెప్పారు. భాజపా, తెదేపా జనసేన కలిసి పోటీ చేస్తాయని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొత్తు పెట్టుకున్నాం. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేశాం"(మిగతా 4వ పేజీలో)

# జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్‌కల్యాణ్ ఎన్నిక



అమరావతి: జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్‌కల్యాణ్ ఎన్నికయ్యారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జనసేన ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. పవన్‌ను శాసనసభాపక్ష నేతగా ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించారు.ఆ ప్రతిపాదనకు మిగిలిన ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

**భాజపా ఎమ్మెల్యేలతో పురందేశ్వరి భేటీ**

మరోవైపు భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యేల భేటీ జరిగింది. ఎమ్మెల్యేలతో భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమావేశమయ్యారు. శాసనసభాపక్ష నేత ఎంపికపై చర్చించారు. అధిష్ఠానం ప్రకటనకు అందరూ కట్టుబడి ఉండాలని సమావేశంలో నిర్ణయించారు.

# సమష్టిగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళదాం: పవన్ కల్యాణ్



విజయవాడ: గత ఐదేళ్లుగా రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు తలెత్తాయని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి కలిసి కట్టుగా పోరాడి అద్భుత విజయాన్ని సొంతం చేసుకుందని చెప్పారు.కూటమి శాసన సభాపక్ష నేతగా చంద్రబాబు పేరును ప్రతిపాదించిన అనంతరం పవన్ మాట్లాడారు."తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు. అందరం కలిసికట్టుగా పోరాడి అద్భుతమైన మెజారిటీలతో గెలిచాం. 164 శాసనసభ స్థానాలు, 21 ఎంపీలను ఎన్డీయే కూటమి దక్కించుకుంది. అద్భుతమైన విజయం ఇది. కూటమి అంటే ఎలా ఉండాలో రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా చూపించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వం అని ఇప్పటం సభలో చెప్పాం.. అదే మాటపై నిలబడ్డాం. ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం.. తగ్గాం.. ప్రజల్లో నమ్మకాన్ని పెంచి అద్భుతమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాం. కక్ష సాధింపులకు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదు. మనందరం సమష్టిగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, శాంతి భద్రతల విషయంలో బలంగా నిలబడతామని చెప్పాం.ఉమ్మడి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సమయంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు కావాలి. నాలుగు దశాబ్దాల అనుభవం, అభివృద్ధిపై అపారమైన అవగాహన, పెట్టుబడులను తీసుకొచ్చే సమర్థత, ప్రతిభ, విదేశాల అధ్యక్షులను తెలుగు రాష్ట్రాల వైపు దృష్టి మళ్లించే శక్తి ఉన్న చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి చాలా అవసరం. ఆయన నలిగిపోయారు. జైల్లో చూశాను. అప్పుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పడిన బాధను చూశాను. మంచిరోజులు వస్తాయి.. కన్నీళ్లు పెట్టొద్దని చెప్పాను. ఆ రోజులు వచ్చాయి.

# ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించండి..

## గవర్నర్‌ను కోరిన కూటమి నేతలు



విజయవాడ: ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కూటమి నేతలు కలిశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి ఎమ్మెల్యేల మద్దతు లేఖను అందజేశారు.తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గవర్నర్‌ను కలిశారు.విజయవాడలో మంగళవారం ఎన్డీయే శాసన సభాపక్ష సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## అత్యున్నత ఐదువేలు

దాదాపు నూట నలభై కోట్ల మంది భారతీయుల్లో ఒక పదకొండు వేల మంది తలా వంద రూపాయలు ఇస్తే ఎంతవుతుంది? పోనీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల నుంచి, ఐదు కోట్ల మంది ఆంధ్ర ప్రజల నుంచి కలిపి వేయిమంది తలా వంద రూపాయలు ఇస్తే ఎంతవుతుంది?లెక్క తరువాత మాట్లాడుదాం.'సినిమా రంగంలో రచయితకు అత్యంత తక్కువగా డబ్బు ఇవ్వాలని నిర్మాతకు ఎందుకనిపిస్తుందంటే అతను ఖాళీ చేతులతో వస్తాడు కనుక' అని రచయిత సౌదా అంటాడు. నిజమే. మేకప్ వేసేవాడు పెద్ద కిట్ తెస్తాడు. విగ్గులకు డబ్బు అడుగుతాడు. కాస్ట్యూమ్ డిజైనర్ బోలెడన్ని బట్టలు కొనాలి కనుక బిల్లు ఎక్కువ. సినిమాటోగ్రాఫర్ కెమెరాలు, లెన్సులు, క్రేన్లు, భారీ పరికరాలు... ఇన్ని వాడుతున్నాడంటే అతనికి ఎంతిచ్చినా తక్కువే. కళా దర్శకుడు వేసే సెట్ కనిపిస్తుంది.మ్యూజిక్ డైరెక్టర్ దగ్గర వాద్యాల బృందం కనిపిస్తుంది. మరి రచయిత దగ్గరో? ఒక తెల్లకాగితం, పెన్ను. ఐదు రూపాయల పెన్ను జేబులో పెట్టుకుని వచ్చేవాడికి, కాగితం మీద అప్పటికప్పుడు రాసిచ్చి వెళ్లేవాడికి డబ్బు ఇవ్వడం అవసరమా అని నిర్మాతకేం ఖర్మ, ఎవరికైనా అనిపిస్తుంది. చిత్రమేమిటంటే సినిమా 'సీన్ పేపర్' నుంచే మొదలవుతుంది. దానిని రచయితే రాయాలి.తన దగ్గరకు వచ్చిన ఆసామీకి టీ ఇచ్చి, అతను తాగి కప్పు దించే లోపలే పాట రాసి ఇచ్చాడట ఆత్రేయ. 'ఐదు నిమిషాల్లో రాశారు. దీనికింత డబ్బు ఇవ్వడం అవసరమా' అన్నాడట ఆసామీ లాల్చీ జేబులో చేయి పెట్టి నసుగుతూ. ఆత్రేయ మొహమాటపడక డబ్బు అందుకుని 'ఈ ఐదు నిమిషాల వెనుక ముప్పై ఏళ్ల తపస్సు ఉంది నాయనా' అన్నాడట. రచయిత చేతికి పని చెప్పే మెదడు ఉందే, అది రాతకు తయారుగా ఉందే, ఆ మెదడు అలా తయారు కావడానికి రచయిత ఏమేమి చేసి ఉంటాడు? ఎన్ని రాత్రులను పుస్తకాలు చదువుతూ తగలెట్టి ఉంటాడు?ఎన్ని తావుల్లో తిరుగుతూ మనుషుల్లో పాత్రలను వెతుకుతూ వారి చెమట, కన్నీరు, రక్తపు చారికలు పూసుకుని ఉంటాడు? వారి సద్బుద్ధుల చందనంలో, దుర్బుద్ధుల దుర్గంధంలో వారే తానై బతికి ఉంటాడు? ఆ రాత్రి ఉదయించిన సంపూర్ణ చంద్రుడి రంగును సరైన మాటల్లో వర్ణించడానికి ఎన్ని గుప్పుల పొగను తాగి ఊపిరిని నలుపు చేసుకుని ఉంటాడు? ఒక గొప్ప వాక్యం కోసం ఎన్ని వందల కాగితాలను చించి ఉంటాడు? ఒక కావ్యజన్మ కోసం ఎన్ని ఊహా పరిష్వంగాలలో పదేపదే సొమ్మసిల్లి ఉంటాడు?లాల్చీ, పైజామా, జేబులో పెన్నుతో అతడు ఎదురు పడినప్పుడు– అవశ్యం– అతని మేధాశ్రమ ఏదీ కనిపించదు. కనుక కలం పట్టి అతను రాసే రాతకు అత్యల్ప రుసుము ఇవ్వవచ్చనే ఆనవాయితీ ఎవరైనా పాటించవచ్చు. కథకు, కవితకు 500 రూపాయల పారితోషికం ఇవ్వొచ్చు. ఇవ్వక ఎగ్గొట్ట వచ్చు. పదుగురిని అడిగో, పి.ఎఫ్ బద్దలు కొట్టో పుస్తకం వేస్తే అమ్మిన ప్రతుల సొమ్ము అమ్మకందారు ఇవ్వొచ్చు. ఇవ్వక పోవచ్చు. పబ్లిషర్లు ఎవరైనా ఉంటే వారు రాయల్టీ ఇవ్వొచ్చు. ఇవ్వకపోనూవచ్చు. ఒకసారి రచయిత పుస్తకం వేశాక వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ తదితరాలలో ఉండే సాహితీ సూక్ష్మక్రిములు అది తమ సొంతంగా భావించి వందలాది పి.డి.ఎఫ్‌లు పంచొచ్చు... పుస్తకం కొనకనే చదువుకోవచ్చు.ఇవన్నీ ఇలాగుంటే తెలుగునాట సాహితీకారులను ప్రోత్సహించడానికి 'ఐదు వేలు' అనే అచ్చొచ్చిన నంబర్ ఒకటి ఉంది. పాతిక, ముప్పై ఏళ్ల క్రితం మొదలైన 'ఐదు వేల రూపాయల' అవార్డు/ బహుమతి తెలుగు సాహితీజాతికి లక్ష్మణరేఖ. నేటికీ, 2024లో కూడా, 'చార్జీలతో కలిపి 5000 రూపాయల' అవార్డు ప్రకటిస్తే అదే పదివేలనుకుని భార్యాపిల్లలను వెంటబెట్టుకువెళ్లే దుఃస్థితి తెలుగు రచయితది.తెలుగు నేలన ఎక్కడ పట్టినా నేటికీ 'మొదటి బహుమతి 5 వేలు, రెండవ బహుమతి 3 వేలు, మూడవ బహుమతి వేయి రూపాయల' దిక్కుమాలిన కథాపోటీలు. వాటికి రాసే సీనియర్ రచయితలు! సాహితీ అకాడెమీ పురస్కార గ్రహీతలు! వెయ్యి రూపాయల లిస్ట్‌లో వీరి పేర్లు! రూపాయి ఊసెత్తక తలపాగా, ముఖం తుడవను పనికిరాని శాలువాతో ఇచ్చే అవార్డులు కొల్ల. వీటికి తోడు 116 డాలర్లు మొహానకొట్టే ఎన్ .ఆర్.ఐ వితరణశీలత ఏమని చెప్పుట?ఇంటికి చెద పట్టిందని ఫోన్ చేస్తే ఐదు వేలకు తక్కువగా ఎవరూ రావడం లేదు. గంట కార్పెంటర్ పని చేస్తే రెండు వేలు నిలబెట్టి వసూలు చేస్తాడు. ప్లంబర్ వచ్చి వాష్‌బేసిన్ వైపు చూడాలంటే కనీస వెల వెయ్యి. కాని తెలుగు రచయిత మాత్రం తన దశాబ్దాల తపస్సుకు 'బాబూ... ఒక్క ఐదు వేలు' అంటున్నాడు. తెలుగు సాహితీవరణంలో నిషేధించాల్సిన ఒకే ఒక నంబర్– ఐదు వేలు!140 కోట్ల భారతీయులలో పదకొండు వేల మంది వంద రూపాయలు ఇస్తే పదకొండు లక్షలు అవుతాయి. అది మన జ్ఞానపీట్అ వార్డు నగదు బహుమతి! 9 కోట్ల తెలుగువారిలో వెయ్యి మంది వంద రూపాయలు ఇస్తే లక్ష అవుతుంది. అది సాహిత్య అకాడెమీ నగదు బహుమతి. జీవితంలో ఒకసారి పొందే వీటి నగదులే ఇలా ఉంటే ఐదు వేల అవార్డుకు వంకలేల అంటారా? ఆ అత్యున్నత అంకెతో అత్యల్పంగా బతికేద్దాం!


## మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదం

### మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్11 : రాయచోటి ,రాష్ట్రంలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదమని లక్ష్మీ ప్రసాద్ రెడ్డిఅన్నారు .మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో, రాయచోటి వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు జరిగాయని అప్పుడు స్పందించక పోగా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ,పోలవరం ప్రాజెక్టు పూర్తి తెలుగుదేశం పార్టీ కటపడి ఉందన్నారు . రాయచోటి జిల్లా కేంద్రం ముసుగులో పట్టణం చుట్టుపక్కల భూములను ఆక్రమాలకు గురి చేశారని మీరు చెప్పిన విధంగానే విచారణ తప్పకుండా చేయిస్తామన్నారు. గత 15 సంవత్సరాలుగా ఇతర నాయకుల సహకారంతో ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వచ్చారు. ఇప్పటి 2024 ఎన్నికలలో ఎన్ని కోట్లు ఖర్చు చేశారో బహిరంగంగా చెబితే నియోజకవర్గ ప్రజలు విని తరిస్తారని మీరు మేక వన్నె పులిలా వసుగు వేసుకోకుండా ప్రజలకు నిజాలు చెప్పాలన్నారు.

# ప్రతి నిర్మాణంకు అనుమతులు తప్పనిసరి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 11 : బాపట్ల బావుడ పరిధిలో చేపట్టే ప్రతి నిర్మాణంకు అనుమతులు తప్పనిసరిగా తీసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి అనుమతులు తీసుకున్న అనంతరం నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బావుడ వైస్ చైర్మన్ బాబురావు అన్నారు. బాపట్ల,రేపల్లె,వేమూరు నియోజకవర్గాలతో పాటు,కాకుమాను, పెదనందిపాడు మండలాల పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బావుడ పరిధిలో ఉన్న రెండు పురపాలక సంఘాలతో పాటు పంచాయతీలకు కూడా ప్రతి నిర్మాణంకు అనుమతులు తప్పనిసరి అని, ప్రతి నిర్మాణమునకు బహుళ అంతస్తులతో సహా అనుమతులు తీసుకున్న అనంతరం మాత్రమే నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయితి పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులను మ్యానువల్ గా కాకుండా ఆన్లైన్ విధానాన్ని బావుడ అమలు చేస్తుందని, ఆన్లైన్ విధానంలో లైసెన్సేడ్ టెక్నికల్ పర్సనల్ ద్వారా దరఖాస్తు చేయించి పంచాయతీలకు సంబంధించిన ఫీజులు, బావుడా అభివృద్ధి ఫీజులు చెల్లించిన తర్వాత పంచాయతీ కార్యదర్శులు అనుమతులు మంజూరు చేయాలని వివరించారు. 300 చదరపు మీటర్ల లోపు నిర్మించు నివాస భవన నిర్మాణములకు అనుమతి మంజూరు చేయు అధికారము పంచాయితీ కార్యదర్శులకు మరియు ఆ పై స్థల విస్తీర్ణములలో మరియు నివాసేతర నిర్మాణములకు అనుమతులు ఇచ్చు అధికారము బావుడా కు కలిగి ఉన్నదనియు, నూతన ఆన్లైన్ విధానంపై పంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించి పంచాయతీ పరిధిలలో ప్రణాళికా బద్ధముగా భవనాలు మరియు లేఔట్ లు నిర్మించి పంచాయితి ల అభివృద్ధికి పాటుపడవలసిందిగాను మరియు పంచాయతీ కార్యదర్శులు బావుడ సిబ్బంది సమన్వయంతో పనిచేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. అనుమతుల మంజూరులో ఆలస్యం కాకుండా త్వరితగతిన భవన నిర్మాణలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ శంకర్రావు, డిఎల్ పిఓ స్వరూప రాణి గారు, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ ఎలీషా బాబు, పంచాయతీ కార్యదర్శులు, లైసెన్సేడ్ టెక్నికల్ పర్సన్స్ మరియు బావుడ సిబ్బంది నరేష్,దివ్య,భార్గవ్,తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా మూడు రోజులు ముగించిన భారతం



రాయల్ జర్నలిజం (రామాపురం) జూన్ 11 : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురంలో జరుగుతున్నటువంటి మహాభారతం కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం లో ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు ఈరోజుతో భారతం మొదలై మూడు రోజులు అయింది ఇంకా 15 రోజులు భారతం జరుగుతున్నది ఎవరైనా దాతలు ఉంటే అన్నదాన కార్యక్రమం చేయవచ్చును అని కమిటీ సభ్యులు తెలిపారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవం సంబేపల్లిలో ర్యాలీ...


### సీజనల్ వ్యాధులు పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి .. జిల్లా మలేరియా అధికారి . వేణుగోపాల్




రాయల్ జర్నలిజం( సంబేపల్లి) జూన్ 11 : మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా సంబేపల్లి మండల లో స్థానిక వైద్య సిబ్బంది ఆశాలతో అవగాహనా సమావేశం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి %దీ%. వేణుగోపాల్,డాక్టర్ యమ్ మధుసూదనరెడ్డి, డాక్టర్ సూర్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మలేరియా సమావేశం జరిగింది జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ఈ జూన్ నెల ఒకటో తారీకు నుంచి 30 తేదీ వరకు మలేరియా మాసోత్సవాలు జరుగుతున్నాయన్నారు.ఆశా డే సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశాలుకు మలేరియా పై పూర్తి అవగాహనా కలిగివుండాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని,దోమతెరలు వాడు కోవాలి దోమల బారి నుండి కాపాడుకోవాలని, లార్వా సర్వే, ఫీవర్స్ సర్వే, డ్రైడే ఫ్రైడే తప్పకుండా నిర్వహించి దోమ లార్వ పెరుగుకుండా చూడాలన్నారు. జూన్ నెల అంతా సిబ్బంది గ్రామాల్లో మలేరియా నివారణపై ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నారన్నారు.ముందు జాగ్రత్తగా జిల్లా అంతా హాస్టల్స్, రెసిడెన్సియల్ స్కూల్స్,అంగనవాడి కేంద్రాల్లో దోమల నివారణ కొరకు సబ్ యూనిట్ అధికారులును డిడిటి స్ప్రేయింగ్ చేయమని ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, సబ్ యూనిట్ అధికారులు వై. ప్రసాద్ యాదవ్, యన్ జయరామయ్య సూపర్ వైజర్స్ సదాశివయ్య, పూర్ణమ్మ, కృష్ణవేణి, నాగరాజు ఏంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుందాం...

రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లె) జూన్ 11 : సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుందామని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , మాజీ ఎంపీపీ రెడ్డయ్య లతో కలిసి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి గ్రామ , మండల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించానని , తాను అధికారంలో ఉన్నన్ని రోజులు అటు రైతుల పక్షాన నిలబడడంతో పాటు , ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు , కార్యకర్తలు , నాయకులు తనవైపు నిలబడి విజయతీరాల వైపు నడిపించేందుకు కృషి చేశారని, కానీ స్వల్ప మెజార్టీతో ఓటమి చెందామని, రాబోయే 2029 ఎన్నికలకు మన పొరపాట్లను సరిదిద్దుకొని ముందుకు వెళ్లడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుందామని అన్నారు. కార్యకర్త పార్టీకి పట్టుకొమ్మ అని , ఇకనుండి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని శ్రీకాంత్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులులక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, సుబ్బరాయుడు, గంగమ్మ ఆలయ చైర్మన్ రెడ్డయ్య,,మాజీ చైర్మన్ నరసింహ రెడ్డి, సర్పంచులు వెంకట నారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్



రెడ్డి, రమణయ్య, మాజీ ఎంపీటీసీ విజయభాస్కర్ రెడ్డి,శివారెడ్డి, లక్ష్మయ్య, ఉప సర్పంచ్ లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి, వైయస్సార్సీపి యువజన నాయకులు అంబాబత్తిన రమేష్ , మాజీ సర్పంచ్ లు రామచంద్ర, దుర్గయ్య, భువనేశ్వర్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, వార్డు మెంబర్ లు ఖాజా,వరుణ్ కుమార్,బస్సయ్యా, బీసీ నాయకులు విజయభాస్కర్,లాల్లు యాదవ్,రవి,,మైనార్టీ నాయకులు చాన్ బాషా,మహమ్మద్ రఫీ(గోరా), మాజీ కోఆప్షన్ సభ్యులు అహమ్మద్ బాషా, మైనార్టీ నాయకులు అబ్దుల్ నబీ,సాహెబ్, సాదుల్లా, తన్వీర్, వైఎస్ఆర్సీపీ నాయకులు శిద్దారెడ్డి, రంగారెడ్డి, జయ,ఓబులేసు, చెన్నకేశవ రెడ్డి, రవి ఆచారి, మధుసూదన్ రెడ్డి, కదిరి నాగేంద్ర బాబు, రవి రెడ్డి,మనోహర్ రెడ్డి,విశ్వనాథ రెడ్డి, నాగార్జున, పచ్చిపాల ధర్మారెడ్డి, అశోక్ రెడ్డి, మోహన్, జనార్దన్ రెడ్డి, నారధ, బాలకృష్ణ రెడ్డి, నాగార్జున, చేన్న కృష్ణారెడ్డి , రంగా రెడ్డి, బాబ్జన్ ,సభాపతి నాయుడు, లక్ష్మి రెడ్డి, డిల్లి విశ్వనాథ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్ రెడ్డి, జయరాం, ఉప్పు శ్రీను ,మిసం వెంకటరమణ, గురుమూర్తి, వెంకటేష్, రాజా రెడ్డి, వెంకట్ రామి రెడ్డి, మాసులు , రామయ్య, శ్రీనివాసులు,పురుషోత్తం,, బండ్రెడ్డి శంకర్ రెడ్డి, సభాపతి నాయుడు, గోపాల్ రెడ్డి,మల్ రెడ్డి, సుబ్బయ్య,, నాగరాజ, రమణయ్య, శివనారాయణ, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాయల రమణ యాదవ్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ప్రయాణం



రాయల్ జర్నలిజం( శింగనమల) జూన్ 11: శింగనమల: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గన్నవరం లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమానికి సి బడిమీద పల్లి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ కాయల రమణ యాదవ్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కార్యకర్తలు కలసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాయల రమణ యాదవ్, ముచ్చుకోట శివయ్య, ఎస్సీ సెల్ కార్యదర్శి డాల్ వీరాంజనే యులు, బాబా ఫక్రుద్దీన్, సుంకయ్య, బయన్న, గిరిబాబు, తదితరులు తరలి వెళ్లారు.

# గాలివీటమ్మకు పట్టు వస్త్రాలు...

### పులి వాహనం ఉత్సవ గాడుగులు బహూకరించిన గాలివీటి కుటుంబ సభ్యులు



రాయల్ జర్నలిజం ( గాలివీడు) జూన్ 11 : అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గాలివీటమ్మ అమ్మవారికి ప్రతి ఏడాది పట్టు వస్త్రాలు ఉత్సవ గొడుగులు పులి వాహనం సారే వస్త్రాలు గాలివీటి కుటుంబ సభ్యులు విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి జాతర సందర్భంగా మంగళవారం అమ్మవారికి సమర్పించామని వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మాజీ ఎంపీపీ గాలివీటి భాస్కర్ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయ సాగర్ రెడ్డి అమ్మవారికి వస్త్రాలు ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది అమ్మవారి జాతరకు మేళతాళాలతో గాలివీడు పట్టణంలోని వారి ఇంటి వద్ద నుంచి అమ్మవారి దేవాలయం వరకు ఊరేగింపు కార్యక్రమం భక్తజనులతో కోలాటాలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొని చుట్టుపక్కల గ్రామాల నుంచి పల్లెల నుంచి గాలివీటి విశ్వనాథరెడ్డి కుటుంబ సభ్యులను చూడటానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# "బైరాజుపల్లిలో ఘనంగా గంగమ్మ జాతర"

### బంధువులతో గ్రామంలో సందడి



రాయల్ జర్నలిజం( రామసముద్రం) జూన్ 11 : రామసముద్రం మండలం, కాప్పల్లి గ్రామపంచాయతీలోని బైరాజుపల్లి గ్రామంలో మంగళవారం గంగజాతర పండుగను కార్యనిర్వాహక్కులు, గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ గంగ జాతరను ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా గ్రామదేవతలైన తిరుపతి గంగమ్మకు, సప్పలమ్మకు, చాముండమ్మ అను గ్రామ దేవతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో దివ్వెలు మోసి తమ ముక్కులను తీర్చుకున్నారు. గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించి ప్రజలు సుఖ శాంతులతో, అష్ట ఐశ్వర్యాలు కలిగి ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కార్యనిర్వహక్కులు పాల్గొన్నారు.

# సొసైటీ సభ్యుల రాజీనామాలు



ఉదయ అక్షరం ప్రతినిధి (కారంచేడు) జూన్– 11 : కారంచేడు మండలం ఆదిపూడి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బోర్డు సభ్యులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పరాజయం పాలవ్వడంతో మనస్తాపానికి గురై తాము రాజీనామా చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు యర్రం లక్ష్మారెడ్డి తెలిపారు. వారితోపాటు సభ్యులు విజయభాస్కర్ రెడ్డి, మల్లికార్జునరావు రాజీనామాలు చేస్తున్నట్టు తెలిపారు.

# ఎన్ సిసి శిక్షణతో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, ఉజ్వల భవిష్యత్..

- సంకల్పబలం ఉంటే ఏమైనా సాధించొచ్చు....
- ఎన్ సిసి వార్షిక శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్...





ఏలూరు,జూన్ 11 (రాయల్ జర్నలిజం): సంకల్పబలం, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఏమైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్న ఎన్ సిసి వార్షిక శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ అనేది ఎంతో ముఖ్యమని విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకున్నట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. మానసికంగా మంచి సంకల్పాన్ని తలచుకొని ముందుకు వెళ్లితే ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ఎవ్వరూ మనల్ని ఆపలేరని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సానుకూల దృక్పదాన్ని అలవర్చుకోవడంతోపాటు సమస్య ఎదురైనప్పుడు కంగారు పడకుండా ఆసమస్య నుండి బయటపడేందుకు ఆలోచన చేయాలన్నారు. ఈ సందర్భంగా తన శిక్షణా సమయంలో హవల్దార్ సత్యరాజ్ అందించిన స్పూర్తిని ఎప్పటికీ మరువలేనన్నారు. తన జీవితకాలంలో సంభవించిన వివిధ పరిణామాలను వివరిస్తూ ప్రతి ఒక్కరి జీవితంలో జారుడుమెట్లు ఉంటాయని, దానితో కుంగిపోకుండా సానుకూల దృక్పదంతో ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. ఎన్ సిసి నేర్పేవాటిలో ముఖ్యమైనది టీమ్ స్పిరిట్ అని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఒకరికొకరు సహాయపడే అలవాటును కూడా పెంచుకోవాలని ఇదే సమయంలో అర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పెంచుకోవడం ద్వారా భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఎన్ సిసి విద్యార్థులుగా రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొనే అవకాశం వస్తే ఎట్టి వదులుకోవద్దని ఆయన హితువు పలికారు. ఎన్ సిసి శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ను కల్పిస్తుందని సి సర్టిఫికెట్ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో అధికారులు చెప్పే ప్రతి విషయాన్ని క్షుణంగా అర్ధం చేసుకోవడంతోపాటు ఆయుధాల ఉపయోగంలో మెలకువతో శిక్షణ పొందాలని ఎన్ సిసి విద్యార్థులకు ఆయన సూచించారు. శిక్షణా సమయంలో వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకునేందుకు జీవననైపుణ్యం, జాతీయ సమైఖ్యత, జాతినిర్మాణం అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తొలుత ఎన్ సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యస్ ముఖర్జి స్వాగతోపాన్యాసం చేశారు. గోదావరి వరదల సమయంలో బాధితులను ఆదుకోవడంలో,ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కృషి అభినందనీయమన్నారు. వారి విధి నిర్వహణలో ప్రతి అంశం లో మానవతా దృక్పథం కనబడుతుందన్నారు.వారి జీవిత శైలి పరిశీలిస్తే ఎదుటి వారికి సహాయపడాలనే తపన ప్రస్ఫుటంగా కనిపిస్తుందని కల్నల్ ముఖర్జీ కొనియాడారు. కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ వై.ఎస్.ఎస్. చంద్రశేఖర్, పెదవేగి తహసీల్దార్ సూర్య ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించెందుకు వీలుగా సర్వం సిద్ధం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 11 : రాష్ట్ర వ్యాప్తం గా వైసిపి పై ఘన విజయం సాదించిన కూటమి నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్ష్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు విజయవాడలో అంగరంగ వైభవంగా జరుగుతున్నఈ కార్యక్రమము బాపట్ల పట్టణం లోని ప్రజలందరూ వీక్షి0చే0దుకు వీలుగా పట్టణం బాపట్ల పట్టణంలోని అగ్రికల్చరల్ కాలేజ్ లోని బీ వి నాథ్ ఆడిటోరియం , విజయలక్ష్మి పురంలోని రోటరీ కళ్యాణమండపం మరియు బాపట్ల మార్కెట్ వద్ద గల ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఉదయం 9 గంటల నుంచి బిగ్ ఎల్ఈడి స్క్రీన్ లలో పెద్ద ఎల్.ఈ.డి స్క్రీన్ లను బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులగా అత్యధిక ఓట్ల తో ఘన విజయం సాదించిన వేగేశన నరేంద్ర వర్మ ఏర్పాటు చేయగా, ప్రమాణ స్వీకారం కార్య క్రమమునకు పాసులు లేని వారి సౌకర్యార్ధం ప్రమాణ స్వీకారకార్యక్రమమును వీక్షిమ్చేమ్దుకు వీలుగా పట్టణంలోని రోటరీ కళ్యాణమండపం, ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశామని ఈ అవకాసమును ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకోనవలేనని బాపట్ల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు.

# దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షు లుగా చీలి మోహనరావు నియామకం

ఏలూరు, ,జూన్ 11 (రాయల్ జర్నలిజం):దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షు లుగా చిలి మోహనరావు నియమితులయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన నాయకులు కార్యకర్తలు సమావేశం మంగళవారం సాయంత్రం తాడేపల్లిగూడెం మండలం కడియద్దా గ్రామంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు అధ్యక్షతనజరిగింది. ఈసమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు వారి యొక్క హక్కుల సాధన కొరకు వారి యొక్క ఆర్థిక అభివృద్ధి సాధనకొరకు దళిత సేన నాయకులు బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి చీలి మోహనరావుని రవి ప్రకాష్ నియ మించి నియామక పత్రాలను అందజేశారు. అదేవిధంగా తణుకు నియోజకవర్గ అధ్యక్షు లుగా దూలపల్లి రాంబాబు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ అధ్యక్షులుగా సత్తయ్య , తాడేపల్లి గూడెం మండల అధ్యక్షులుగా ఉండ్రాజు వరపు కృష్ణ , పెంటపాడు మండల మహిళా అధ్యక్షురాలుగా ఉండ్రాజు వరపు సరోజిని, కడియద్ద గ్రామ అధ్యక్షులుగా గడ్డం సుందర్ రావు, ఉపాధ్యక్షులుగా ఉండ్రాజు వరపు వెంకటేశ్వరరావు, జగ్గన్నపేట గ్రామ అధ్యక్షులుగా కిలాడి రవి, గౌరవాధ్యక్షులుగా కంకిపాటి సుబ్బారావు, నీలాద్రిపురం కృష్ణాపురం, పుల్లయ్య గూడెం గ్రామాలకు అధ్యక్షులుగా జాలపర్తి వెంకటేశ్వరరావు అనువార్లను రవి ప్రకాష్ నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర దళిత సేన కార్యదర్శి బేతాళ జయసుధ, పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు దిరుసు పాముల పుష్ప, పెద్ద తాడేపల్లి గ్రామ మహిళా అధ్యక్షురాలు రమణ, కొండ్రుప్రోలు గ్రామ మహిళా అధ్యక్షురాలు కంకిపాటి దుర్గ, ఉపాధ్యక్షురాలు రమ్య , గౌరవ అధ్యక్షురాలు ధనలక్ష్మి , పశ్చిమ గోదావరి జిల్లాహొ నాయకులు గడ్డం రాజు, మధుమంచి విజయ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడలో కమిటీ సభ్యుల సమావేశం

### వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్



విజయవాడ ,జూన్ 11 (రాయల్ జర్నలిజం): జై ఆంధ్ర ( జై భారత్ ) రాష్ట్రాల కమిటీ సభ్యులుగా బి ద్వివేది నియామకం నేడు జరిగిందని నియామక పత్రం అందుకున్నారని సుమిత్రానందన్ తెలిపారు . జాతీయ అధ్యక్షులు సుమిత్రానందన్ మాట్లాడుతూ ి ఏపీ రాష్ట్రా కమిటీ సభ్యులుగా ద్వివేదిని , ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ గా పి లాల్ ను నియమించామని తెలిపారు . ఏపీ తెలంగాణలో నూతన కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ వాణి ప్రదీప్ మీడియా ప్రకటనలో తెలిపారు . పదవి తీసుకున్న ద్వివేది మాట్లాడుతూ నవంబర్ 17వ తారీఖున జాతీయ అధ్యక్షులు బీ హెచ్ సుమిత్రానందన్ ఆదేశాల మేరకు విజయవాడలో ఘనంగా మూడో వార్షికోత్సవ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు .

## రాష్ట్రంలో కూటమి, కొత్తపేట, రాజమండ్రి, నియోజకవర్గాలలో బండారు, గోరంట్ల విజయంతో 108 కొబ్బరికాయల మొక్కు తీర్చుకున్న మురళీకృష్ణ




(ఆలమూరు) ,జూన్ 11 (రాయల్ జర్నలిజం):రాష్ట్రంలో కూటమి, కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు, రాజమహేంద్రవరం రూరల్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంచలన విజయాలు నమోదు చేసి కొత్త చరిత్ర రాసిన సందర్భంలో ఆలమూరు శ్రీమంతుడు, శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు తనయుడు యువ నాయకుడు వంటిపల్లి మురళీకృష్ణ మండల కేంద్రమైన ఆలమూరు శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయల మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి, కొత్తపేట, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బండారు సత్యానందరావు విజయం సాధిస్తే ఆంజనేయ స్వామి వారికి 108 కొబ్బరికాయలు కొడతానని మొక్కులు అఖండ విజయంతో మొక్కులు తీర్చుకుంటున్నమని తెలిపారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# పవన్ కళ్యాణ్‌ను కలిసిన లీలాకృష్ణ, ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట,జూన్ 11 (రాయల్ జర్నలిజం): జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన సందర్భంగా పవన్ కళ్యాణ్ కు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసి, రాష్ట్ర రాజకీయాల్లో కనీ విని ఎరుగని చారిత్రాత్మక విజయాన్ని జనసేనపార్టీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన వేగుళ్ళ జోగేశ్వరరావు కి ఆయన అభినందలు తెలిపారు. కూటమి అభ్యర్ధి విజయంలో కీలకపాత్ర పోషించిన వేగుళ్ళ లీలాకృష్ణ కి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# చంద్రబాబు హయాంలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి



భీమవరం ,జూన్ 11 (రాయల్ జర్నలిజం): విశాఖపట్నం కు చెందిన ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకురాలు డా. ఊహ మహంతి, నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు పర్యాయాల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు పరిపాలించిన సమయంలోనే మన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని, ఇప్పుడు నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ, చంద్రబాబు గారి నాయకత్వంలో, జనసేన నేత పవన్ కళ్యాణ్ గారితో కూటమి ఏర్పడిన కారణంగా, రాష్ట్రం మరింత సుస్థిర పరిపాలనను అనుభవించి, సమర్ధవంతమైన అభివృద్ధిని పొందగలదని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ గారు కూడా సహకారం అందిస్తారని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మరియు సంస్కరణలు దేశాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు దోహదపడతాయని చెప్పారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడు గారికి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి మరియు నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న మంత్రివర్గ సభ్యులందరికీ డా. ఊహ మహంతి గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాది హామీ చట్ట ప్రకారం 100రోజులు పనికల్పించాలి



భీమవరం ,జూన్ 11 (రాయల్ జర్నలిజం):పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో ఉపాది కూలీల పని ప్రదేశాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షలు ఎస్.అశ్రియతో కలసి పరిశీలించారు. బి.బలరాం ఉపాది కూలీలకు ఎదురవుతున్న సమస్యలపై ఉపాది పనులు ఏవిదంగా జరుగుతున్నాయనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. బలరాం మాట్లాడుతూ ఉపాది హామీ చట్ట ప్రకారం 100రోజులు పనికల్పించాలి కాని అన్ని రోజులు పనులు కల్పించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హిళలకైతే మూడు లేక నాలుగువారాలు మాత్రమే పనులు కల్పిస్తున్నారని అన్నారు. భారీ యంత్రాలు వచ్చేయడంతో వ్యవసాయ కూలీలకు పని దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. వేసవి కాలంలో ఉపాది కూలీలకు సమ్మర్ అలవెన్సులు, పని ప్రదేశాల్లో ఎండ తీవ్రత బారిన పడకుండా ఉపాది కూలీలకు టెంట్లు చల్లని త్రాగునీరు, మజ్జిగ అందించాలన్నారు. కాని ఇవేమి అమలు కావడంలేదని కూలీలు వాపోయారు. ఉపాది కూలీలకు పనిముట్ల అందించాలన్నారు. ఏదేని ప్రమాదం జరిగితే అత్యవసర చికిత్స నిమిత్తం ఏర్పాట్లు చేయాలని అన్నారు.కాని ఇవేమి జరగడంలేదన్నారు.చట్ట ప్రకారం ఉపాధి కూలీలకు 100రోజులు పనికల్పించాలని, పని ప్రదేశాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు కల్పించాలని బి.బలరాం ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని కేంద్రప్రభుత్వం నీరుకార్చకుండా బలోపేతం చేయాలని 200 రోజులపని రోజుకు 600 వేతనంగ నార్ణయం చేయాలని బలరాం కోరారు.

## మహిళల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా మహిళలను వేధిస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

### జై ఆంధ్ర( జై భారత్ ) రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ మడ్డి శ్రీదేవి



ఏలూరు ,జూన్ 11 (రాయల్ జర్నలిజం): జై ఆంధ్ర ( జై భారత్ ) సమాచార హక్కు సంఘం ఏపీ రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ మడ్డి శ్రీదేవి మాట్లాడుతూ ఈరోజు ఏలూరు తన కార్యాలయంలో సమావేశం జరిగిందని .ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానందన్ పాల్గొన్నారు అని తెలిపారు .తన దృష్టికి మహిళలను వేధిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి అతని బావ పై ఫిర్యాదు వచ్చిందన్నారు .వినతి పత్రం తీసుకున్న జాతీయ అధ్యక్షులు ఫోన్ ద్వారా వారి బంధువులను హెచ్చరించారని తెలిపారు .మహిళలను వేధిస్తే సహించేది లేదని ఈ విషయాన్ని వచ్చే సోమవారం అధికారుల దృష్టికి తీసుకెళ్తానని శ్రీదేవి తెలిపారు .మహిళకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానన్నారు .

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ప్రవేశాల పురోగతి పై సదస్సు




భీమవరం ,జూన్ 11 (రాయల్ జర్నలిజం): స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో కళాశాల మరియు సామాజిక సేవా విభాగ సంయుక్త ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ సచివాలయ సహాయకులకు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సహాయ సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి కె. బాలు సాధన మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్ధినీ, విద్యార్థుల ప్రవేశాలను ఈ సంవత్సరం మరింత ఎక్కువ చేయాలని, దీని కొరకు మీరందరూ ప్రతీ గ్రామానికి, ఏరియాకు వెళ్లి ప్రజలలో, తల్లిదండ్రులలో వసతి గృహాలలో వసతి ఏర్పాట్లపై అవగాహన కల్పించి వంద శాతం అడ్మిషన్లను చేయాలని, వసతి గృహాలలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు ఎప్పటి కప్పుడు చేపట్టి విద్యార్థులకు మరిన్ని అవసరాలను తీర్చుతూ, ఇంటి కన్నా హాస్టల్ మెరుగు అనే భావనను వారిలో కల్పించినట్లయితే అది రాబోయే కాలంలో విద్యార్థులే మనకు పబ్లిసిటీ ఇస్తారని, తద్వారా మనం మరిన్ని ప్రభుత్వ పథకాలను, సౌకర్యాలను కల్పించవచ్చని, వారి అభివృద్ధికి మనం బాటలు వేయవచ్చని ' అన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించినందుకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా సి సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.ఎస్.సాయిబాబా, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, కళాశాల కార్యాలయ పర్యవేక్షకులు తోట ఏడుకొండలు, మరియు అయిదు మండలాల సచివాలయ సహాయకులు సుమారు వందమంది హాజరయ్యారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# గోదావరిలో మునిగి తల్లీకుమారుడు మృతి


వేలేరుపాడు : కొడుకు నీళ్లలో మునిగి కొట్టుకుపోతుంటే కాపాడాలని కన్నతల్లి చేసిన ప్రయత్నంలో ఆమె కూడా నీళ్లలో మునిగి ప్రాణాలు కోల్పోయింది.అప్పటి వరకు భార్య, కుమారుడితో ఆనందంగా గడిపిన ఆ వ్యక్తి కళ్లెదుటే వారు నీళ్లలో మునిగిపోవడాన్ని చూసి అతను పడిన బాధ వర్ణనాతీతం. ఈ విషాదకర ఘటన సోమవారం వేలేరుపాడు మండలం కట్కూరులో చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.తెలంగాణ రాష్ట్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని చిన్నశెట్టి బజారులో నివాసం ఉంటున్న అల్లంశెట్టి నాగేశ్వరరావు, అతని బంధువు వంటశాల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు 11 మందితో కలిసి రెండు ఆటోల్లో కట్కూరులోని ఉమారామలింగేశ్వరాలయానికి వెళ్లారు. దైవ దర్శనం అనంతరం అందరూ కలిసి సమీపంలోని గోదావరిలో స్నానం చేసేందుకు దిగారు.ఆ సమయంలో అల్లంశెట్టి తేజశ్రీనివాస్(22) ప్రమాదవశాత్తు మునుగుతూ కొట్టుకుపోతుండటాన్ని గమనించిన తల్లి నాగమణి(45) కుమారుడ్ని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించింది. ఈ క్రమంలో ఆమె కూడా మునిగిపోయింది. కుటుంబీకులు, బంధువులు నీళ్లలో కొట్టుకు పోతున్న వారిని కాపాడాలని యత్నించినా ఫలితం లేకపోయింది. కళ్లెదుటే భార్య, ఒక్కగానొక్క కుమారుడు నీట మునిగి గల్లంతు కావడంతో నాగేశ్వరరావు బోరున విలపించారు.వేలేరుపాడు తహసీల్దార్ చెన్నారావు, ఉప తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో శ్రీహరి, ఎస్సై లక్ష్మీనారాయణ గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి తల్లీకుమారుల మృతదేహాలను బయటకు తీయించారు.నాగేశ్వరరావు, అతని భార్య నాగమణి తోపుడు బండిపై బత్తాయిరసం విక్రయిస్తూ జీవనం సాగించేవారు. వారి కుమారుడు తేజశ్రీనివాస్ కిరాణా దుకాణంలో గుమస్తాగా పనిచేసేవారు. నాగమణి, తేజశ్రీనివాన్ మృతితో అశ్వారావుపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# రోజూ ఎండు కొబ్బరి తింటే శరీరంలో ఏమవుతుందో తెలుసా?



అమరావతి : ఎండు కొబ్బరిలో ప్రోటీన్స్, విటమిన్స్ ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని వైరల్ ఇన్ఫెక్షన్ నుంచి రక్షించడమే కాక చర్మ సమస్యల నుండి కాపాడతాయి.కొబ్బరి ఆహారంలో భాగం చేసుకుంటే బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యలు దరిచేరవు.మానసిక ఆరోగ్యానికి ఎండు కొబ్బరి బాగా పనిచేస్తుంది. ఇక కొబ్బరి నూనె అల్జీమర్స్ నివారణకు సాయపడుతుందని పలు అధ్యయనాల్లో తేలింది. ఇక బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఉపయోగకరం. అయితే జీర్ణం కావడానికి కొంచెం ఎక్కువ సమయం పట్టినా.. శరీరానికి మాత్రం మేలు చేకూరుస్తుంది.ఇక ఐరన్ పుష్కలంగా ఉండే ఎండు కొబ్బరిని బెల్లంతో కలిపి తీసుకోవడం వల్ల రక్త హీనత సమస్య తగ్గుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల తలనొప్పి బాధితులకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన శరీరానికి శక్తి వస్తుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడవచ్చు. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అంతేకాదు తరచూ ఎండు కొబ్బరి తినడం వల్ల సంతాన లేమి సమస్యలు తగ్గుతాయని, క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా తక్కువని నిపుణులు చెబుతున్నారు. రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు మెదడు పని తీరు మెరుగుపడుతుందని, అయితే మితంగా తీసుకున్నప్పుడే ప్రయోజనాలు కలుగుతాయిని వివరిస్తున్నారు.ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. దీని గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనాన్ని అందించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను సులభంగా తగ్గిస్తాయి. తరచూ అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పనిసరిగా ఆహారంలో కొబ్బరిని తీసుకోవాలి. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన మెదడు పదును పెట్టడమే కాకుండా జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం మన జుట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు. ఇది క్రమంగా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. అలాగే మీ జుట్టు నల్లగా మెరుస్తుంది. ఎండు కొబ్బరి మనకు ఆరోగ్యం మాత్రమే కాదు.. అందాన్ని కూడా అందిస్తుంది. చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడంలోనూ సహాయపడుతుంది. చర్మం మృదువుగా , స్మూత్ గా మారుతుంది.

# యాపిల్ ఇంటెలిజెన్స్ లాంచ్.. ఏఐ ప్రపంచంలో పెను సంచలనం!




అమరావతి : కాలిఫోర్నియా వేదికగా జరిగిన డబ్ల్యూడబ్ల్యూడీసీ (వరల్డ్? వైడ్? డెవలపర్స్? కాన్ఫరెన్స్ 2024) వేదికగా.. "యాపిల్? ఇంటెలిజెన్స్?''ని లాంచ్? చేసింది దిగ్గజ టెక్? సంస్థ యాపిల్?.పర్సనలైజ్డ్ ఏఐలో ఇది పెను సంచలనం సృష్టించే అవకాశం ఉంది. ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్ పరికరాలలో వ్యక్తిగత కృత్రిమ మేధస్సును విప్లవాత్మకంగా మార్చడానికి ఈ కొత్త ఫీచర్? రెడీ అవుతోంది. వినియోగదారులకు శక్తివంతమైన, సహజమైన, ఇంటిగ్రేటెడ్, వ్యక్తిగత, ప్రైవేట్ అనుభవాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.ప్రైవసీకి ప్రాధాన్యత ఇస్తూనే వినియోగదారుల వ్యక్తిగత సందర్భాలను అర్థం చేసుకోవడానికి అత్యంత ప్రాముఖ్యతను యాపిల్? సీఈఓ టిమ్ కుక్ నొక్కి చెప్పారు. ఇది కేవలం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే కాదని, ఇది పర్సనల్ ఇంటెలిజెన్స్ అని, ఇది యాపిల్?కి తదుపరి ముఖ్యమైన ముందడుగు అని కుక్ అన్నారు.

### వ్యక్తిగత డేటా ఇంటిగ్రేషన్

వ్యక్తిగత డేటా, కాంటెక్స్? యాపిల్ ఇంటెలిజెన్స్?లో ఇంటిగ్రేషన్, క్యాలెండర్, మ్యాప్స్ వంటి యాప్స్‌లో ఇన్పుట్ చేసిన సమాచారాన్ని ఉపయోగించుకుంటుంది. గోప్యతపై దృష్టి సారించడంతో, యాపిల్ జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా భద్రతను మేనేజ్? చేసేటప్పుడు పర్సనలైజ్డ్? అనుభవాలను అందిస్తుంది.ఉదాహరణకు.. యాపిల్ ఇంటెలిజెన్స్ ఈ-మెయిల్స్?ని విశ్లేషించగలదు, వాటిని అర్థం చేసుకోగలదు, సంబంధిత సూచనలు- ఫైళ్లను అందించగలదు. అదనంగా, ఇమేజ్ జనరేషన్ వినియోగదారులను కాంటాక్ట్?లను పోలిన కార్టూన్ చిత్రాలను సృష్టించడానికి, సందేశాల ద్వారా వాటిని భాగస్వామ్యం చేయడానికి అనుమతిస్తుంది.తాజా యాపిల్ హార్డ్?వేర్?కు అనుకూలమైన ఆన్-డివైజ్ మోడళ్లతో నడిచే యాపిల్ ఇంటెలిజెన్స్ స్థానిక ప్రాసెసింగ్ కోసం బిగ్? లాంగ్వేజ్?, ఇంటెలిజెన్స్ నమూనాలను ఉపయోగిస్తుంది. గోప్యతా కారణాల వల్ల క్లౌడ్ సేవలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. అయితే, డేటా గోప్యతను నిర్ధారిస్తూ మరింత అధునాతన ఏఐ మోడళ్ల కోసం యాపిల్ "ప్రైవేట్ క్లౌడ్ కంప్యూట్" ను ప్రవేశపెడుతోంది.


### మెరుగైన సిరి ఇంటిగ్రేషన్..

యాపిల్ ఇంటెలిజెన్స్?తో పాటు ముఖ్యమైన నవీకరణలలో ఒకటి ఆపరేటింగ్ సిస్టమ్స్?లో సిరి మెరుగైన ఇంటిగ్రేషన్! సిరి ఇప్పుడు రీడిజైన్ చేసిన ఇంటర్ఫేస్?ని కలిగి ఉంది. వాయిస్ కమాండ్లతో పాటు టెక్స్ట్-ఆధారిత ప్రశ్నలను పరిచయం చేస్తుంది. విభిన్న వినియోగదారు ప్రాధాన్యతలను గుర్తిస్తుంది.అంతేకాకుండా.. యాపిల్ ఇంటెలిజెన్స్ కోర్ యాప్స్?ని విస్తరించింది. మెయిల్ లోపల సందేశాలను కంపోజ్ చేయడం, స్మార్ట్ రిప్లైలను ఉపయోగించడం వంటి కార్యాచరణలను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా, జెన్మోజీ, ఇమేజ్ ప్లేగ్రౌండ్ వంటి ఫీచర్లు ఎమోజీలను కస్టమైజ్ చేయడానికి, మెసేజింగ్ యాప్స్?లో ఆన్-డివైజ్ చిత్రాలను జనరేట్ చేయడానికి కొత్త మార్గాలను పరిచయం చేస్తాయి.ఐఓఎస్, ఐప్యాడ్ఓఎస్ 18, మాక్ఓఎస్ సెకోయా, విజన్ఓఎస్ 2 తో సహా లేటెస్ట్ ఆపరేటింగ్ సిస్టమ్ అప్డేట్లతో వస్తున్న యాపిల్ ఇంటెలిజెన్స్ పర్సనలైజ్డ్? ఏఐ అనుభవాల్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇన్నోవేషన్?- ప్రైవసీ పట్ల ఆపిల్ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

### ఐఓఎస్? 18 వచ్చేస్తోంది..


యాపిల్?, ఐఫోన్? లవర్స్?కి క్రేజీ న్యూస్?! యాపిల్? ఐఓఎస్? 18 వచ్చేస్తోంది! ఈ మేరకు.. సోమవారం జరిగిన యాపిల్ వరల్డ్ వైడ్ డెవలపర్స్? కాన్ఫరెన్స్ (యాపిల్? డబ్ల్యూడబ్ల్యూడీసీ) అత్యంత ఆసక్తిగా సాగింది. ఐఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్ ఐఓఎస్ 18 గురించి అనేక కొత్త ప్రకటనలు ఈ ఈవెంట్ కనిపించాయి?.

# లోక్‌సభలో ఏకైక ఎంపీ దంపతుల జంట.. అందరి దృష్టి వీరిపైనే?



న్యూఢిల్లీ : ఎన్నికల పోరులో వేర్వేరు స్థానాల నుంచి గెలిచి లోక్‌సభకు చేరుకునే దంపతులు చాలా అరుదుగా కనిపిస్తారు. అయితే ఈసారి 18వ లోక్‌సభలో యూపీ నేత అఖిలేష్ యాదవ్, ఆమె భార్య డింపుల్ యాదవ్ పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ జంట ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆయన భార్య డింపుల్ యాదవ్ ఒకేసారి లోక్‌సభకు ఎన్నికవడం ఇదే తొలిసారి. అఖిలేష్ తన సంప్రదాయ స్థానమైన కన్నౌజ్ నుంచి ఎంపీగా ఎన్నిక కాగా, అతని భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో వీరిద్దరూ రికార్డు స్థాయి ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎస్పీ నుంచి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఎంపీల్లో డింపుల్ యాదవ్ అగ్రస్థానంలో ఉన్నారు. తరువాతి స్థానంలో ఆమె భర్త అఖిలేష్ యాదవ్ ఉండటం విశేషం.లోక్‌సభ కార్యకలాపాల సమయంలో ఇద్దరూ సభలో కూర్చున్నప్పుడు పలువురి దృష్టి వీరిపై నిలవనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ అజామ్‌గఢ్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. అదే సమయంలో డింపుల్ యాదవ్ కన్నౌజ్ నుంచి పోటీ చేసినా, విజయం సాధించలేకపోయారు. అయితే ఎస్పీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ యాదవ్ మరణంతో మెయిన్‌పురి సీటు ఖాళీ అయ్యింది. అప్పుడు అక్కడ జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి డింపుల్ యాదవ్ లోక్‌సభకు చేరుకున్నారు.అఖిలేష్ యాదవ్ తొలిసారిగా తన భార్యతో కలిసి లోక్‌సభకు హాజరుకావడమే కాకుండా, ఈసారి ఆయనతో పాటు ఆయన ముగ్గురు సోదరులు కూడా ఎంపీలుగా సభకు రానున్నారు. కన్నౌజ్ నుంచి అఖిలేష్ యాదవ్, మెయిన్‌పురి నుంచి డింపుల్ యాదవ్, అజంగఢ్ నుంచి ధర్మేంద్ర యాదవ్, ఫిరోజాబాద్ నుంచి అక్షయ్ యాదవ్, బదౌన్ నుంచి ఆదిత్య యాదవ్‌లు ఎంపీలుగా ఎన్నికయ్యారు. ఈ విధంగా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఎంపీలుగా లోక్‌సభలోకి అడుగుపెట్టడం మరో రికార్డు కానుంది.

# ఎన్డీఏలో చీలికలు: కేంద్ర మంత్రివర్గంలో అంటుకున్న అసమ్మతి..!



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంలో అప్పుడే లుకలుకలు మొదలయ్యాయి. మంత్రి పదవుల కేటాయింపు వ్యవహారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చుక్కలు చూపిస్తోంది.కొలువుదీరిన కొన్ని గంటల్లోనే అసమ్మతి జ్వాలలు అంటుకున్నాయి. చురచురమంటూ విస్తరిస్తోన్నాయి. సొంత బలం లేని మోదీ.. దీన్ని ఎలా హ్యాండిల్ చేస్తారనేది తేలాల్సి ఉంది.మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ 292 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 272 మంది సభ్యుల సంఖ్యాబలం అవసరం. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం లేకపోయినప్పటికీ- భాగస్వామ్య పక్షాల సహాయంతోఈ మేజిక్ ఫిగర్‌ను అందుకుంది బీజేపీ.ఈ ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా లభించింది 240 సీట్లు మాత్రమే. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల అండతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. మేజిక్ ఫిగర్ కంటే 20 సీట్లు మాత్రమే అధికంగా లభించిన నేపథ్యంలో టీడీపీ- 16, జేడీయూ- 12 సీట్లు అత్యంత కీలకంగా మారాయి బీజేపీకి.అదే సమయంలో కొన్ని కీలక శాఖలు, కేబినెట్ హోదాను భాగస్వామ్య పక్షాలకు కేటాయించకపోవడం.. ఇప్పుడు ఎన్డీఏలో చీలికలకు బీజం వేసింది. ప్రత్యేకించి- మహారాష్ట్రకు చెందిన శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్ వర్గం).. పదవుల పంపకాలపై బాహటంగానే మోదీని విమర్శిస్తోన్నాయి.అజిత్ పవార్ వర్గానికి ఒకరు, ఏక్‌నాథ్ షిండే వర్గానికి ఏడుమంది లోక్‌సభ సభ్యుల బలం ఉంది. ఈ ఎనిమిది మంది ఎంపీలు కూడా ఎన్డీఏకు మద్దతు ప్రకటించారు. ఈ రెండు వర్గాలకు కలిపి ఒక కేబినెట్, మరో స్వతంత్ర హోదా గల సహాయ మంత్రి పదవి దక్కింది మోదీ కేబినెట్‌లో.బుల్దానా నుంచి గెలిచిన షిండే వర్గ ఎంపీ ప్రతాప్ రావ్ జాదవ్.. ప్రమాణ స్వీకారం కూడా చేశారు. అజిత్ పవార్ మాత్రం ఈ ఆఫర్‌ను వ్యతిరేకించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎనిమిది మంది సభ్యులను ఇచ్చినప్పటికీ తమకు కేబినెట్‌లో రెండు మంత్రి పదవులే ఇవ్వడం అందులో ఒక్కటే కేబినెట్ హోదాతో కూడుకుని ఉండటం వారికి మంటపెట్టింది.అదే సమయంలో రెండు ఎంపీలు మాత్రమే ఉన్న కర్ణాటకకు చెందిన జనతాదళ్ (సెక్యులర్) ఒక కేబినెట్ హోదా దక్కింది. కుమారస్వామి కేంద్రమంత్రిగా ప్రమాణం చేశారు. అలాగే- హిందుస్తాన్ ఆవామీ లీగ్ పార్టీ చీఫ్ జీతన్ రామ్ మాంఝీకి కేబినెట్ హోదా లభించింది. ఈ పార్టీ నుంచి గెలిచింది ఆయన ఒక్కరే. అయినా కేబినెట్ హోదాను పట్టుబట్టి సాధించుకున్నారాయన.దీనితో పాటు- అయిదుమంది ఎంపీలు మాత్రమే ఉన్న లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్ పాశ్వాన్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్‌కూ కేబినెట్ హోదా లభించింది. తమకంటే తక్కువ మంది ఎంపీలు ఉన్న పార్టీలకు కేబినెట్ హోదా ఇవ్వడం, సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ.. రెండు పదవులతో సరిపెట్టడం మహారాష్ట్ర పార్టీలకు మింగుడు పడట్లేదు.దీని ప్రభావం మహారాష్ట్ర ప్రభుత్వంపైనా పడే ప్రమాదం లేకపోలేదు. 40 ఎమ్మెల్యేల బలం ఉన్న ఎన్సీపీ చీలిక వర్గ నేత అజిత్ పవార్.. తన సొంత గూడు మహా వికాస్ అఘాడీ వైపు చూపులు సారించే అవకాశాలను కొట్టిపారేయట్లేదు. ఆయనతో ఇప్పటికే సంప్రదింపులు మొదలుపెట్టినట్లు సమాచారం. ఆయన మళ్లీ తమతో కలుస్తారంటూ కాంగ్రెస్ నేత విజయ్ నామ్‌దేవ్ రావ్ వడెట్టివర్.. ధీమాగా చెబుతున్నారు.

# అన్‌స్టాపబుల్ విక్టరీ ఇది... ఊహించని విజయాన్ని నిలుపుకోవాలి



అమరావతి : గతంలో ఎన్నడూ లేని విధంగా చూడని విజయాన్ని ఈరోజు చూశామని చంద్రబాబు అన్నారు. శాసనభ పక్షనేతగా ఎన్నికయిన అనంతరం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఎనిమిది జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసిందన్నారు.శ్రీకాకుళం నుంచి కడప వరకూ చూస్తే ఎక్కడ చూసినా విజయాలేనని అన్నారు. చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా కడపలో ఏడు సీట్లకు మూడు సీట్లలో గెలిచామని తెలిపారు. జనసేన 21 సీట్లను తీసుకుని 21 గెలిచారన్నారు. పది సీట్లు తీసుకున్న బీజేపీ ఎనిమిది సీట్లలో గెలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో మరో విషయం ఏంటంటే.. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎక్కడా ఎన్నికల్లో సహకరించలేదని ఒక్క ఫిర్యాదు కూడా అందలేదన్నారు.నమ్మకం పెట్టుకున్నారు...ప్రజలు ఈ ఎన్నికల్లో తమపై నమ్మకం పెట్టుకున్నారన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజలు ఇచ్చిన తీర్పు వల్లనే ఢిల్లీలో మనకు గౌరవం దక్కిందన్నారు. ఏపీ ప్రతిష్ట పెరిగిందన్నారు. అభ్యర్థుల ఎంపిక సమయంలో అన్ని విషయాలు ఆలోచించామని, చిన్న చిన్న సమస్యలు తప్ప ఎక్కడా పెద్ద సమస్యలు ఎక్కడా రాలేదన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కారకులయ్యారన్నారు. ఇలాంటి విజయాన్ని తాను ఎప్పుడు చూడలేదన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు తనను పరామర్శించడానికి వచ్చి జనసేన, టీడీపీ పొత్తు పెట్టుకుంటున్నామని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. మూడు పార్టీలు కలసి పోటీ చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పవన్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. అందరి కృషి...ఓట్లు బదిలీ అవుతుందా? లేదా? అన్న అనుమానం ఎన్నికలకు ముందు ఉండేదని చంద్రబాబు అన్నారు. కోవూరులో మూడు పార్టీలు కలసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి ఆరు జిల్లాల్లో పర్యటించామని తెలిపారు. నరేంద్ర మోదీ, అమిత్ షాలు వచ్చి ప్రజలకు స్పష్టత ఇచ్చారన్నారు. అందరి కలయికే మన విజయమని చంద్రబాబు అన్నారు. అందరూ అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పడిన కష్టాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. మీ అందరి సహకారంతో రేపు తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్నానని, మోదీ, ఎన్డీఏ నేతలు కూడా వస్తున్నారని తెలిపారు. ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమయిందని చంద్రబాబు అన్నారు. అందుకు కేంద్ర సహకారం అవసరమని చంద్రబాబు అన్నారు. మోదీ, అమిత్ షాలు కూడా రాష్ట్రానికి సహకరిస్తామని హామీ ఇచ్చారని ఈ సమావేశంలో తెలిపారు. అహంకారాన్ని ప్రజలు హర్షించరని ఈ ఎన్నికలు నిరూపించాయన్నారు. ఈ ఎన్నిక కేస్ స్టడీ...ఈ ఎన్నిక ఒక కేస్ స్టడీ అవుతుందన్నారు. మనం కూడా కక్ష తీర్చుకోవాలని ముందుకు పోకూడదని, అదే సమయంలో తప్పు చేసిన వాడిని క్షమించకూడదు.. చట్టపరంగా శిక్షించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. దాడులు చేశారన్నారు. అయినా సరే వళ్ళు నిద్ర పోకుండా పార్టీని కాపాడుకున్నారన్నారు. తన కుటుంబానికి జరిగిన అవమాన్ని భరించలేక సభ నుంచి బయటకు వచ్చానన్నారు. గౌరవించిన ప్రజలను మనం విస్మరించకూడదన్నారు. శాసనసభను గౌరవ సభగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. ప్రజా పాలన అందిస్తామని చెప్పారు. లోతుగా పరిశీలిస్తే తప్పు ఎంత అప్పు చేశారో కూడా తెలియదన్నారు. వీటన్నింటినీ అధిగమించి మనం రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనించాలని ఆయన శాసనసభ్యులకు పిలుపు నిచ్చారు.

# మన రాజధాని అమరావతి.. ఆర్థిక రాజధానిగా విశాఖ : చంద్రబాబు



అమరావతి : రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇవ్వలేని విధంగా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు చంద్రబాబునాయుడు. ప్రజల తీర్పుతో మన బాధ్యత మరింత పెరిగిందన్నారు.రాష్ట్ర ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నూటికి నూరు శాతం నేతలు, కార్యకర్తలు పని చేశారన్నారు. ప్రతీ కార్యకార్తలు, నేతలు అభినందిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. 1994 ఎన్నికలు ఒక సైడ్ జరిగినా, ఇన్ని సీట్లు రాలేదన్నారు చంద్రబాబు. ప్రస్తుతం మనం కేవలం 11 సీట్లలో మాత్రమే ఓడిపోయామన్నారు. 93 శాతం రావడం దేశ చరిత్రలో చాలా అరుదని చెప్పుకొచ్చారు. 57 శాతం ఓట్లు పోలయ్యాయని తెలిపారు.విజయవాడలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో కూటమి శాసనసభా పక్ష సమావేశం జరిగింది. కూటమి తరపున సీఎం అభ్యర్థిగా చంద్రబాబు పేరును పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. మిగతా సభ్యులు ఆయన్ని ఏకగ్రీవంగా అంగీకరించారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేశారన్నారు. జనసేన అయితే 100శాతం గెలిచిందన్నారు. బీజేపీ పది సీట్లు తీసుకుంటే ఎనిమిది గెలవడం ఆషామాషీ కాదన్నారు చంద్రబాబు.మన రాజధాని అమరావతేనన్న చంద్రబాబు నాయుడు.. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖను ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతామని , కర్నూల్ ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. కేంద్ర సహాయం అవసరమని బీజేపీ నాయకత్వాన్ని కోరామని పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని వివరించారు. పవన్ సమయస్ఫూర్తి ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. తాను జైలులో ఉన్నప్పుడు పవన్ వచ్చి పరామర్శించారని, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకుందన్నారు. ఇందులో ఎలాంటి పొరపచ్చాలకు తావులేకుండా పనిచేశామన్నారు.గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం పూర్తిగా శిథిలమైందన్నారు చంద్రబాబు. పదవి వచ్చిందని విర్రవీగితే ఇలాంటి పరిస్థితే వస్తుందన్నారు. ఇదంతా కేస్ స్టడీ అవుతుందన్నారు. బూతులు మాట్లాడిన వారు, రౌడీయిజం చేసినవారిని ప్రజలు దూరంగా పెట్టారన్నారు. ఐదేళ్లు పాలించిన వ్యక్తి ప్రవర్తనకు ఇచ్చిన తీర్పు అన్నారు. తప్పు చేసినవాళ్లకు చట్టపరంగా శిక్ష తప్పదన్నారు. విధ్వంస, కక్ష రాజకీయాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు.పోలవరం ప్రాజెక్టు ముంపు నేపథ్యంలో ఏడు మండలాలను ఏపీలో కలిపిన విషయాన్ని వివరించారు చంద్రబాబు. ఫస్ట్ కేబినెట్‌లో దీన్ని ఆమోదించి ఆర్డినెన్స్ పెట్టి తర్వాత బిల్లులో పొందుపరిచారన్నారు. అప్పట్లో 72 శాతం పనులు చేశామన్నారు. పోలవరం ప్రాజెక్టు, నదులు అనుసంధానం చేయడం, మన రాజధాని అమరావతి అని మరోసారి స్పష్టం చేశారు. విశాఖను ఆర్థిక రాజధానిగా తయారు చేస్తామన్నారు. విశాఖను రాజధానిగా చేస్తామని చెప్పిన జగన్, ఆయనను అక్కడికి రాకుండా ఈసారి ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. కర్నూల్‌ను న్యాయ రాజధాని చేస్తామని హామీ తప్పితే ఏమీ లేదన్నారు.ఇకపై పరదాలు కట్టుకోవడం, చెట్లు తొలగించడం అనేది ఇకపై ఉండదన్నారు. ముఖ్యమంత్రి కూడా మామూలు మనిషేనన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# బంగారం కొనాలనుకునేవారికి గుడ్ న్యూస్.. భారీగా తగ్గిన ధరలు..!

బంగారం ధరలో నిరంతర క్షీణత ఉంది. వారంలో మొదటి ట్రేడింగ్ రోజున కూడా అది స్పష్టంగా కనిపిస్తుంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఫ్యూచర్ బంగారం ధర సోమవారం రోజు కనిష్ట స్థాయి రూ.77,751కి పడిపోయింది.బంగారం ధర తగ్గుదలను పరిశీలిస్తే జూన్ 6 నుంచి 2000 రూపాయలకు పైగా తగ్గింది. బంగారంతోపాటు వెండి ధరలు కూడా తగ్గాయి.

**బంగారం ఎంత ధర తగ్గింది?**

జూన్ 6వ తేదీన గురువారం ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.73,131 కాగా.. జూన్ 10న కమోడిటీ మార్కెట్ ప్రారంభమైనప్పుడు రూ.70,751కి చేరుకుంది. దీని ప్రకారం ఈ మూడు ట్రేడింగ్ రోజుల్లో బంగారం ధర రూ.2,380 తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ గురించి మాట్లాడుతూ.. ఇది ఔన్స్‌కు 2300 దిగువకు చేరుకుంది.

**బంగారం ధర (బంగారం తాజా ధరలు)**

ఈరోజు మీరు కూడా బంగారు ఆభరణాలను కొనుగోలు చేయాలనుకుంటే కొనుగోలు చేసే ముందు బంగారం తాజా ధరల గురించి తెలుసుకోవాలి. ఈరోజు జూన్ 11న దేశంలో బంగారం ధర 24 క్యారెట్ల (10 గ్రాములు) రూ.71,180 కాగా, 22 క్యారెట్ల (10 గ్రాములు) రూ.65,200గా ఉంది.

# చిక్కుల్లో సునీతా విలియమ్స్ - అంతరిక్ష కేంద్రంలో సూపర్ బగ్!



అమరావతి :భారత సంతతికి చెందిన మహిళా వ్యోమగామి సునీతా విలియమ్స్ చిక్కుల్లోపడ్డారు. అంతరిక్ష కేంద్రంలో సూపర్ బగ్‌గా పిలిచే ఎంటర్ బాక్టర్ బుగాన్ డెన్సిస్ అనే బ్యాక్టీరియా ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు.మూసి ఉండే వాతావరణంలో ఈ బ్యాక్టీరియా పెరుగుతుందని, బహుళ ఔషధాలను నిరోధించ గలిగే శక్తిమంతమైనదని వివరించారు. ఈ బ్యాక్టీరియా మల్టీ-డ్రగ్ రెసిస్టెంట్ కావడంతో దీనిని 'సూపర్ బగ్' అని పిలుస్తుంటారని, శ్వాసకోశ వ్యవస్థపై ఈ బ్యాక్టీరియా ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.కాగా ఈ సూపర్ బగ్‌తో ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ పాటు మరో ఎనిమిది మంది సిబ్బంది చిక్కుల్లో పడ్డారు. సునీతా విలియమ్స్ పాటు బారీ యూజీన్ వ్యోమగామి ఇద్దరూ జూన్ 6, 2024న అంతర్జాతీయ అంతరక్ష కేంద్రానికి చేరుకున్నారు. మిగతా ఏడుగురు సిబ్బంది చాలా కాలంగా అక్కడే ఉన్నారు. ఈ 'స్పేస్ బగ్స్' గ్రహాంతరాలకు సంబంధించినవి కావని, వ్యోమగాముల ద్వారా భూమి నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం చేరి ఉంటాయని శాస్త్రవేత్తలు బలంగా భావిస్తున్నారు.

**మలావిలో విమానం మిస్సింగ్... వైస్ ప్రెసిడెంట్ సౌలోస్ పరిస్థితి ఏంటి?**

తూర్పు ఆఫ్రికాలోని మలావి ఓ విమానం మిస్సింగ్ అయింది. మలావి రక్షణ శాఖకు చెందిన ఈ విమానంలో ఆ దేశ ఉపాధ్యక్షుడు సౌలోస్ క్లాస్ చిలిమా ఉన్నారు. అలాగే, మరో తొమ్మిది మంది కూడా ఉన్నారు. ఈ విమానం స్థానిక కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 9.17 గంటలకు షెడ్యూల్ ప్రకారం గమ్యస్థానానికి చేరుకోవాల్సి వుంది. ఆ విమానం ఉదం 10.02 గంటల వరకు కూడా ల్యాండింగ్ కాలేదు. పైగా, రాడార్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో ఆ విమానం అదృశ్యమైనట్లు అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.రాజధాని నగరం లిలాంగ్వే నుంచి బయలుదేరిన ఈ విమానం రాడార్‌తో విమానానికి సంబంధాలు తెగిపోయాయని, కాంటాక్టు కోసం ఏవియేషన్ అధికారులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని మలావి అధ్యక్ష, కేబినెట్ కార్యాలయం ఒక ప్రకటనలో వివరించాయి. కాగా, విమానం కోసం మలావి అన్వేషణ కొనసాగుతోంది. సెర్చ్, రెస్క్యూ ఆపరేషను అక్కడి ప్రభుత్వం ఆదేశించింది. కాగా అదృశ్యమైన విమానంలో చిలిమా భార్య మేరీ, యునైటెడ్ ట్రాన్స్ ఫర్మేషన్ మూవ్మెంట్ (యూటీఎం) పార్టీకి చెందిన పలువురు అధికారులు ఉన్నారు.మూడు రోజుల క్రితం మాజీ క్యాబినెట్ మంత్రి రాల్ఫ్ కసంబర చనిపోయారు. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వం తరపున హాజరయ్యేందుకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. దీంతో ఆ దేశ ప్రస్తుత అధ్యక్షుడు లాజరస్ చక్వేరా తన అధికారిక పర్యటనలను రద్దు చేసుకున్నారు. సెర్చ్ ఆపరేషన్ ను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. కాగా విమానం మిస్సింగ్కు కారణం ఇంకా తెలియరాలేదు.

# ముహూర్తం.. మూఢం



కాణిపాకం: ఈ ఏడాది శుభ ముహూర్తాలకు మూఢం అడ్డుపడింది. నెల రోజుల తరువాత మరోసారి శూన్యమానం శుభకార్యాలకు ఆటంకంగా మారింది. దీంతో ప్రస్తుతం ఆగ స్టు ఐదో తేదీ వరకూ పెళ్లి బాజాలకు బ్రేక్ పడింది. ఏప్రిల్ 28 నుంచి వరుసగా మూఢం రావడంతో రెండున్నర నెలలుగా వివాహాలు, ఉపనయనాలు, గృహ ప్రవేశాల వంటి శుభకార్యాలు నిలిచిపోయాయి. క్రోధి నామ సంవత్సరం ఏప్రిల్ తొమ్మిదో తేదీ నుంచి ముహూర్తాలు ప్రారంభమై 26వ తేదీ చైత్ర మాసం వరకూ కొనసాగాయి. ఏప్రిల్ 28వ తేదీ చైత్ర చవితి ఆదివారం నుంచి జూలై ఎనిమిదో తేదీ వరకూ ఆషాఢ శుద్ధ తదియ వరకూ శుక్ర మౌఢ్యమి (మూఢం) నడుస్తోంది. మే 7 నుంచి చైత్ర బహుళ చతుర్దశి మంగళవారం నుంచి జూన్ ఏడో తేదీ వరకూ గురు మౌఢ్యమి నడిచింది. వరుసగా గురు, శుక్ర మౌఢ్యములు రావడంతో రెండు నెలలుగా వివాహాలకు ఆటంకం ఏర్పడింది. మరో వైపు జూలై ఐదో తేదీ నుంచి ఆషాఢ మాసం ప్రారంభం అవుతుంది. ఆషాఢ మాసం ఆగస్టు ఐదో తేదీ వరకూ కొనసాగుతుంది. ఇది శూన్యమాసం కావడంతో ఈ నెలలో కూడా వివాహాలు, ఉపనయనాలు, గృహ ప్రవేశాల వంటి శుభకార్యాలు నిర్వహించరు. మొత్తం మీద ఏప్రిల్ 28 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకూ పెళ్లి బాజాలు మోగే అవకాశం లేదని పండితులు, పురోహితులు చెబుతున్నారు. మూఢంలో కేవలం అన్నప్రాసన, అక్షరా భ్యాసం, నామకరణం, నూతన వ్యాపారాల ప్రారంభోత్సవాలు, సీమంతాలు, రిజిస్ట్రేషన్ల వంటి పనులను మౌఢ్యమిలోని మంచి రోజుల్లో చేసుకోవచ్చని పం డితులు సూచిస్తున్నారు. సెప్టెంబర్ నాలుగో తేదీ నుంచి అక్టోబర్ మూడో తేదీ వరకూ భాద్రపదం కూడా శూన్యమాసం కావడంతో ఈ నెలలో వివాహాల ముహూర్తాలు ఉండవు.

# నేరుగా ఖాతాలోకి రూ.11 వేలు వేస్తున్న కేంద్రం.. ఈ పని చేస్తే చాలు!



న్యూఢిల్లీ : ఇటీవల కాలంలో డబ్బులు సంపాదించడానికి ఒక్కొక్కరూ పడుతున్న కష్టలు అన్నీ ఇన్నీ కాదు. ఎందుకంటే.. ఈరోజుల్లో ఒక చేతితో సంపాదనా అనేది ఒక పక్కకు రాకుండా పోతుంది.ఇక చాలి చాలని సంపాదతో ఇళ్లు గడవడమే కష్టంగా మారింది. దీంతో ప్రతిఒక్కరూ రెండు చేతులతో సంపాదించడం కోసం విశ్వప్రయత్నలే చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లను అనుసరిస్తుంటే.. మరి కొంతమంది రకరకాల బిజినెస్ లను ప్రారంభిస్తూ సంపాదిస్తున్నారు. ఇలా ఏదో ఒక రకంగా కష్టపడితే కానీ, ఎవరూ సంపాదించలేరు. అలాంటిది ఏదో ఒక రూపంలో ఈజీగా డబ్బు వస్తుందంటే ఎవరూ మాత్రం కాదని అంటారు. అది కూడా ఒకేసారి చేతికి రూ.11వేలు వస్తే కళ్లకు అద్దుకొని మరి తీసుకుంటారు. మరి అది నిజంగా జరిగితే ఎంతో బాగున్ను అని చాలామంది అనుకుంటారు. అయితే తాజాగా ఆ నిజాన్ని సాకరం చేసుకొనేలా కేంద్ర ప్రభుత్వం నేరుగా ఖాతాలోకి వచ్చే ఓ బంపర్ ఆఫర్ ను ప్రకటించింది. అయితే దీనికి ఈ ఒక్క పని చేస్తే చాలు. ఇంతకి ఆ వివరాలేంటో తెలుసుకుందాం.చాలామంది ఇంట్లోనే ఉండి ఈజీగా డబ్బు సంపాదించాలని అనుకుంటారు. అలాంటి వారి కోసం తాజాగా కేంద్ర ప్రభుత్వం ఓ బంఫర్ ఆఫర్ ను ప్రకటించించింది. కాగా, ఇంట్లోనే ఉండి కొద్దిగా సమయాన్ని కేటాయిస్తే చాలు రూ.11 వేలు గెలుచుకునే అవకాశం అందుబాటులోకి తీసుకువచ్చింది. పైగా అది కూడా కేంద్ర ప్రభుత్వమే నేరుగా ఈ నగదు ప్రోత్సహంను అందిస్తోంది. ఇందుకోసం మీరు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు. మీ ఇంటి నుంచే మీ మెదడుకు పని చెప్పి ఈ రూ. 11 వేలు పొందవచ్చు.అయితే మై గౌవ్ పోర్టల్ ద్వారా ఈ నగదును పొందే అవకాశం గురించి మీరు తెలుసుకోవచ్చు. అయితే, వీటిపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో ఎంతోమంది నైపుణ్యవంతులు ఇందులో పాల్గొనలేకపోతున్నారు.మరి ఆ వివరాలేంటో చూద్దాం.తాజాగా కేంద్ర ప్రభుత్వం ఓ కాంటెస్ట్ ను నిర్వహిస్తోంది. అదే స్లోగన్ రైటింగ్. కాగా, ఇందులో పాల్గొని విజేతగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తోంది. అయితే అందుకు మీరు చేయవలసిన పని ఏమిటంటే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం, పన్ను చెల్లింపుదారుల్లో ప్రజలకు చైతన్యం కలిగించడం కోసమే కేంద్రం ఈ స్లోగన్ రైటింగ్ పోటీని నిర్వహిస్తుంది. అయితే ఈ పోటీ అనేది హిందీ, ఇంగ్లీష్ భాషల్లోనే ఉంటుంది. కాగా, ఇందులో పాల్గొని మంచి మంచి స్లోగన్ అందించిన వారికి రూ. 11 వేలు అందిస్తారు. ఇక టాప్ 3 వరకు విజేతలుగా నిలిచిన వారికి కూడా నగదు ప్రోత్సాహకాలు అందుతాయి. కాకపోతే టాప్ 3లో నిలిచి వారికి జూలై 24 వ తేదీన ఇన్‌కమ్ ట్యాక్స్ దే నాడు ప్రైజ్ మనీ అందించి సన్మానిస్తారు. ఇక ఈ పోటీలో పాల్గొనాలని భావించే వారు వెంటనే పూర్తి వివరాలు తెలుసుకుని సిద్ధం కండి. ఇప్పటికే ఈ పోటీకి సంబంధించిన ఎంట్రీలు జూన్ 5 వ తేదీ నుంచే మొదలయ్యాయి.ఇక దీనిని దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 25 వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఇందుకోసం మై గౌ వెబ్‌సైట్ లోకి వెళ్లాలి. ఇక అక్కడ మంచి స్లోగన్ రాసి విజేతగా నిలిస్తే రూ. 11 వేలు మీవే. ఇంకేందుకు ఆలస్యం మీ మెదడుకు పని చెప్పి ఆదాయపు పన్ను విభాగం, పన్ను చెల్లింపుదారుల్లో అవగాహన కల్పించే విధంగా మంచి స్లోగన్ రాసేయండి.

# సామాన్యుల నెత్తిన మరో పిడుగు.. భారీగా పెరిగిన ఉల్లి ధర

అమరావతి : పెరుగుతున్న ధరలతో సామాన్యులు కుదేలవుతున్నారు. ఇప్పటికే కూరగాయల ధరలు, నిత్యవసరాల రేట్లు భారీగా పెరిగి సామాన్యుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఇక టమాటా ధర అయితే ఇప్పటికే భారీగా పెరిగింది.ఓపెన్ మార్కెట్‌లో కిలో టమాటా ధర 60-70 రూపాయలు పలుకుతుంది. ఇది అనే కాదు.. కూరగాయల ధరలన్ని పైపైకి ఎగబాగుతున్నాయి. ఈ క్రమంలో సామాన్యుల నెత్తిన బాంబు వేయడానికి ఉల్లిపాయ కూడా రెడీ అవుతోంది. మార్కెట్‌లో ఉల్లి ధర భారీగా పెరిగింది. ఆ వివరాలు..కూరగాయలు కొనాలంటేనే సామాన్యుడు భయపడుతున్నాడు. ఇప్పటికే టమాటా, ఇతర కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. ఇక నిన్నమొన్నటి వరకు అందుబాటులో ఉన్న ఉల్లి ధర.. చూస్తుండగానే పైపైకి చేరుతుంది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రూ.40-రూ.45 వరకు పలుకుతోంది. మహారాష్ట్ర మార్కెట్ నుంచి దిగుమతులు తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం ఉల్లి మార్కెట్ దేశ వ్యాప్తంగా ఫేమస్. ఈ మార్కెట్‌కు షోలాపూర్, నాసిక్, పూణే, అహ్మద్‌నగర్ ప్రాంతాల నుంచి నిత్యం కనీసం 450 టన్నుల వరకు ఉల్లి దిగుమతులు అవుతుంటాయి. కానీ ఈసారి అవి భారీగా తగ్గిపోయాయి. దాంతో ఉల్లి రేటు పెరిగింది.తాడేపల్లిగూడెం నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లోని పలు మార్కెట్లకు సైతం ఉల్లి ఎగుమతులు జరుగుతుంటాయి. అయితే ఈ మార్కెట్‌కు ప్రస్తుతం రోజుకు 240 టన్నుల ఉల్లి మాత్రమే వస్తోంది. గతంలో ఇది 450 టన్నులుగా ఉండేది. ఫలితంగా గత వారం రోజులుగా ఉల్లి ధరల్లో మార్పులు వచ్చాయి. వారం క్రితం రిటైల్ మార్కెట్‌లో కేజీ రూ.20 నుంచి రూ.30 వరకు పలికిన కేజీ ఉల్లి.. ఇప్పుడు రూ.50-రూ.60కి చేరింది. వారం క్రితం వరకు రూ.100కు మూడు కిలోల ఉల్లి విక్రయిస్తుండగా.. ప్రస్తుతం దుకాణాల వద్ద నాణ్యతను కిలో రూ.40 నుంచి రూ.45 వరకు అమ్ముతున్నారు. డిమాండ్, సరఫరా మధ్య అంతరం ఏర్పడటం వల్ల ధరలు పెరిగాయని మార్కెట్ నిపుణులు అంటున్నారు.మరోవైపు కూరగాయల ధరలు సైతం భారీగా పెరిగాయి. వేసవి ఎండల తీవ్రత వల్ల కూరగాయల సాగుకు తీవ్ర నష్టం కలిగింది. అధిక ఉష్ణోగ్రతల వల్ల పూత మాడిపోయి దిగుబడులు పడిపోవడంతో, కూరగాయల ధరలకు రెక్కలొచ్చాయి. మొన్నటి వరకు కిలో వంకాయలు 20 ఉండగా.. ఇప్పుడు రెట్టింపు అనగా.. రూ.40కి చేరగా, బెండకాయలు రూ.24 నుంచి రూ.40కి చేరాయి. బీరకాయలు రూ.30 నుంచి రూ.50కి పెరిగాయి. మరోవైపు పప్పు, ఉప్పు వంటి నిత్యవసర వస్తువుల ధరలు కూడా ఆకాశానికి ఎగబాకాయి. పెరిగిన ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీ, ఆరోజు షెడ్యూల్ ఖరారు


అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశాక నరేంద్ర మోదీ ఏపీ పర్యటనకు రానుండటం ఇదే తొలిసారి.జూన్ 12న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబు ప్రమాణం కార్యక్రమానికి ప్రధాని మోదీ విచ్చేయనున్నారు.

**కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ఈవెంట్**

ఈ నెల 12న విజయవాడ కేసరపల్లి ఐటీ పార్కు వద్ద చంద్రబాబు ప్రమాణ స్వీకారం జరగనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధాని నరేంద్ మోదీ బుధవారం ఉదయం 8.20 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరనున్నారు. ఉదయం 10.40 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు మోదీ చేరుకుంటారు. ఎయిర్ పోర్ట్ నుంచి చంద్రబాబు ప్రమాణ స్వీకార ప్రాంగణానికి 11 గంటల వరకు చేరుకుంటారని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఏపీ సీఎం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.45 గంటలకు ప్రత్యేక విమానంలో ఒడిశాలోని భువనేశ్వర్ పర్యటనకు ప్రధాని మోదీ బయల్దేరి వెళ్లనున్నారని సమాచారం.

**మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన చంద్రబాబు, పవన్**

దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి (జూన్ 9న) ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో ఆదివారం రాత్రి వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ఆహ్వానం అందిన కొన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు, సినీ, వ్యాపార ప్రముఖులు హాజరయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఎన్డీయే ఇతర మిత్రపక్ష పార్టీల నేతలు మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరై వీక్షించారు. మోదీ ప్రమాణ స్వీకారం కారణంగా చంద్రబాబు ప్రమాణం వాయిదా వేసుకోవడం తెలిసిందే.



**10 వేల మంది పోలీసులతో బందోబస్తు**

ఏపీ సీఎంగా ఈ 12న ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. దాంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అతిథుల కోసం విజయవాడలోని పెద్ద హోటళ్లలో గదులు బుక్ చేశారు. దాదాపు 10 వేల మంది పోలీసులను ఈవెంట్ బందోబస్తు కోసం వినియోగిస్తున్నారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం నుంచి గన్నవరంలోని వేదిక వరకూ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీజీ బృందం విజయవాడలో స్థానిక పోలీసులతో కలసి భద్రతను సమన్వయం చేసుకుని సెక్యూరిటీ పటిష్టం చేశారు. సీఎస్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సీఎం ప్రమాణ స్వీకారం ఏర్పాట్ల పర్యవేక్షణకు అధికారులను ఆదేశించారు.

# 40 ఏళ్ల తరువాత అక్కడ లోక్ సభ స్థానాన్ని దక్కించుకున్న కాంగ్రెస్!



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ యూపీ లోని అలహాబాద్ లోక్ సభ స్థానాన్ని సుమారు 40 సంవత్సరాల తరువాత మళ్లీ ఇప్పుడు గెలిచింది.ఈసారి లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నుంచి నీరజ్ త్రిపాఠి, కాంగ్రెస్ నుంచి ఉజ్వల్ రమణ్ సింగ్ పోటీ చేశారు. ఈ క్రమంలోనే ఉజ్వల్ బీజేపీ అభ్యర్థి పై సుమారు 58 వేల పై చిలుకు మెజార్టీతో విజయాన్ని సొంతం చేసుకున్నారు.ఉజ్వల్ సమాజ్‌వాది పార్టీ సీనియర్ నేత రేవతి రమణ్ సింగ్ కుమారుడు. ఉజ్వల్ గతంలో ఎస్పీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ములాయం సింగ్ యాదవ్ మంత్రివర్గంలో పని చేశారు. అయితే కొన్నిరోజుల క్రితం ఎస్పీని వీడి కాంగ్రెస్‌లో కి వచ్చారు. ఇండియా కూటమి పొత్తులో భాగంగా అలహాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, గెలుపొందారు.అలహాబాద్ నుంచి కాంగ్రెస్ చివరిసారి 1984లో గెలిచింది. అప్పుడు కాంగ్రెస్ నుంచి బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ పోటీ చేసి గెలిచారు. కానీ మూడేళ్లకే ఆయన రాజీనామా చేయడంతో ఉపఎన్నిక జరిగింది. నాటి నుంచి 2024 వరకు కాంగ్రెస్ పార్టీకి అలహాబాద్ అందని ద్రాక్షగానే ఉంది. 40 సంవత్సరాల తరువాత ఇప్పుడు ఆ స్థానాన్ని కాంగ్రెస్ అందుకుంది.

# ప్రమాణ స్వీకార పండగకు ప్రత్యేక బస్సులు



కర్నూలు : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు..ఈ కార్యక్రమానికి హాజరయ్యేవారి కోసం ప్రతి నియోజకవర్గానికి నాలుగు బస్సులు కేటాయించారు. వెళ్లేవారికి ప్రత్యేకంగా పాసులు జారీ చేయనున్నారు. వీటినే అధికారులు అందిస్తారు. పాసులున్నవారు ఆయా బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారు. ప్రతి నియోజకవర్గానికి 200 చొప్పున పాసులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి 2,800 మంది బస్సుల్లో వెళ్లే అవకాశముంది. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ సమీపంలో ప్రమాణస్వీకార వేదిక ఏర్పాటు చేశారు. సుమారు రెండు లక్షల మందికి సరిపోయేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి తరఫున 164 మంది అభ్యర్థులు విజయం సాధించిన నేపథ్యంలో తెదేపా, జనసేన, భాజపా నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరయ్యే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంచనాలకు మించి జనం హాజరైతే సమస్యలు తలెత్తుతాయన్న ఉద్దేశంతో పాసులున్న వారిని మాత్రమే లోనికి పంపాలని నిర్ణయించారు.

**ప్రజాప్రతినిధుల అనుచరులకు ప్రత్యేకం**

ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ అనుచరులతో కార్లలో వెళ్లనున్నారు. ఒక్కో ఎమ్మెల్యే కనీసం 20 మందితో వెళ్లే అవకాశముంది. దీంతోపాటు మంత్రి పదవి వరించినవారు పెద్దఎత్తున అనుచరులతో కలిసి వెళ్లే అవకాశముంది. కేసరపల్లిలో సుమారు 65 ఎకరాలను వాహనాల పార్కింగ్ కోసం కేటాయించారు. ఏ ప్రాంతం నుంచి వచ్చే వాహనాలు ఎక్కడ నిలపాలన్న అంశాలపై ఇప్పటికే ఎమ్మెల్యేలకు సమాచారం పంపారు. వీవీఐపీలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం తరఫున చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ సృజన ఇప్పటికే మండలస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పార్టీ తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

**మండలాల్లో భారీ తెరలు**

ఎంపీడీవో కార్యాలయాల ప్రాంగణాల్లో చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీ తెరలపై వీక్షించే ఏర్పాట్లు చేయాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. 'లైవ్ స్ట్రీమింగ్' విధానంలో తెరలపై ప్రదర్శిస్తారు. నియోజకవర్గంలో ఒకచోట ఎక్కువమంది

# From 'Maryada' to 'Saiyam': Mohan Bhagwat's Latest Speech Sounds Like a Message to Modi

New Delhi: "Jo karm karta hai, lekin karm mein lipt nahi hota, usmein ahankaar nahi aata, wahi sevak kehlane ka adhikari rakhta hai (The one who works, but doesn't get worked up, he who does not have ego within, only he has the right to be called a servant)," said Rashtriya Swayamsevak Sangh (RSS) chief Mohan Bhagwat during a speech that felt like a sermon for the swayamsevaks.Bhagwat was speaking in Nagpur at an RSS programme in light of the recently conducted Lok Sabha elections.In a long speech, Bhagwat advised his followers to "accept diversity, live together" and "respect others too". He also expressed his displeasure at the amount of "falsehood that was propagated" using "modern technology" during the course of the election. The RSS chief remarked that the campaigning for the Lok Sabha elections had heightened “social tensions and suspicion” among the populace. He also emphasised the need for peace in the conflict-ridden state of Manipur.It must be reminded that the Bharatiya Janata Party (BJP) chief, J.P. Nadda, in May 2024 had told The Indian Express that the "BJP runs itself" and is "capable". It "needed the RSS" when the "BJP was less capable".Since this statement by Nadda, Bhagwat had not commented on anything political. Now that the BJP failed to get a majority on its own in the Lok Sabha, the RSS chief's June 10 speech feels like a message to the BJP, and Narendra Modi specifically.

‘Elections are not wars’

Bhagwat’s speech was peppered with some bizarre claims about how "society has become a menace" as "women have started drunk driving". But a large part of it was also focused on reminding his followers that elections are not wars and opponents shouldn't be treated as “adversaries".“Elections are an essential process of democracy. Since there are two sides in it, there is a contest. But there is a dignity to it. Lies should not be used. People are being elected to go to the Parliament and run our country. They will do so by coming to a consensus. This contest is not a war," said Bhagwat."The way things have happened, the way both the sides have attacked below the belt, the way they completely ignored the impact of campaign strategies that would lead to divisions, increasing social and mental fault-lines, and unnecessarily drew the organisations like RSS in the same."“Organisations like RSS were also dragged into it needlessly," he added.

On falsehoods in the election campaign

"Falsehood was presented with the help of technology," said Bhagwat when speaking about the 2024 Lok Sabha campaign."Modern technology was used to propagate falsehood. How will a country like that function?" he asked.

A message to Modi?

